


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 31-12-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 97 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సద్గురు వీడియోతో మోదీ ప్రచారం



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతన్న సంగతి తెలిసిందే. అయితే బీజేపీ మాత్రం సీఏఏపై జరుగుతున్న ఆందోళనలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. అలాగే సీఏఏకు మద్దతుగా దేశ ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ సీఏఏకు మద్దతు కూడగట్టేలా సోషల్ మీడియాలో ప్రచారం మొదలుపెట్టారు. సీఏఏ అనేది శరణార్థులకు పౌరసత్వం కల్పించడానికి మాత్రమేనని.. ఎవరి పౌరసత్వం తొలగించడానికి కాదని ట్వీట్ చేశారు. ఇండియా సపోర్ట్స్ సీఏఏ హ్యాష్ ట్యాగ్‌ను కూడా జత చేశారు. నమో యాప్‌లో ఈ హ్యాష్ ట్యాగ్‌తో వెతికితే సీఏఏకు సంబంధించి సమగ్ర సమాచారం లభిస్తుందని.. దానిని అందరికి షేర్ చేసి సీఏఏకు మద్దతుగా నిలవాలని కోరారు. అంతేకాకుండా సీఏఏపై సద్గురు జగ్గీ వాసుదేవ్ వివరణకు సంబంధించిన వీడియోను కూడా మోదీ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. కాగా, సీఏఏ ముస్లింలపై వివక్ష కనబరిచేలా ఉందని ఆందోళనకారులు చెబుతున్నారు. రాజ్యాంగం మూల సూత్రాలను దెబ్బతీసే విధంగా సీఏఏ ఉందని విమర్శిస్తున్నారు.

## చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు: పెద్దిరెడ్డి



అమరావతి : అభివ ృద్ధి ఒకే చోట కేంద్రీక ృతమైతే ఇబ్బందులు వస్తాయని.. గతంలో హైదరాబాద్‌లో అదే జరిగిందని పరిశ్రమల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అన్నారు. అమరావతిలోని సచివాలయంలో సోమవారం మంత్రి మాట్లాడుతూ.. రాజధాని రైతుల భూములకు ఎలాంటి ధోకా లేదని భరోసానిచ్చారు. రైతుల భూములపై హైపవర్ కమిటీ స్పష్టం ఇస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులను కొట్టిన వారిపై కేసులు పేడితే.. చంద్రబాబు ఎందుకు రద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడి చేస్తే చంద్రబాబు కనీసం స్పందించలేదని, రాజధాని రైతులను ముంచేసి చంద్రబాబు ఇప్పుడు డ్రామాలాడుతున్నాడని విమర్శించారు. రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై పూర్తి ఆధారాలు ఉన్నాయని, గత ప్రభుత్వంలో భారీగా ఇసుక దోపిడీ జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి ఎన్జీటీ రూ. 100 కోట్ల జరిమనా తరువాయి 2లో..

# ఏపీలో ఇసుక డోర్ డెలివరీ



## నిర్ణయం తీసుకున్న ఏపీ సర్కార్ ...

## సమీక్షలో కీలక ఆదేశాలు

అమరావతి: ఇక నుండి ఏపీలో ఇసుకను డోర్ డెలివరీ చెయ్యాలని సీఎం జగన్ నిర్ణయించారు.సామాన్యులకు సకాలంలో ఇసుకను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఏపీ ప్రభుత్వం మరో ముందడుగు వేసిన వైసీపీ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ర్యాంపుల్లో ఏవిధమైన దోపిడీకి అవకాశం లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన ఇసుక పాలసీని అందుబాటులోకి తెచ్చారు. దీంతో ఇసుక అక్రమ రవాణాకు పూర్తిగా అడ్డుకట్ట పడడంతో వినియోగదారులకు సకాలంలో ఇసుక లభ్యమవు తోంది. ఇసుక పాలసీ,అమలవుతున్న తీరుపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమీక్షా సమావేశం నియమించారు. జనవరి 2 నుండి క ృష్ణా జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద దీనిని అమలు చెయ్యనున్నారు. జనవరి 7 నుండి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ,కడప జిల్లాల్లో డోర్ డెలివరీకి శ్రీకారం చుట్టనున్నారు. ఇక జనవరి 20 కల్లా అన్నిజిల్లాల్లో డోర్ డెలివరీ చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. ఇసుక కొరత నివారించటానికి , ప్రజల ఇసుక కష్టాలు తీర్చటానికి నిర్ణయం తీసుకున్న జగన్ సర్కార్

**రాష్ట్రంలో స్టాక్ యార్డుల్లో ఇసుక పరిస్థితిపై సమీక్ష .. సీఎం సూచనలు**

రాష్ట్రంలోని 200 పైచిలుకు స్టాక్ యార్డుల్లో 13 చోట్ల ఇసుక వెనువెంటనే అయిపోతుందని గుర్తించారు. రవాణాఛార్జీలు తగ్గుతాయని చాలామంది ఆ 13 స్టాక్‌యార్డులనుంచే బుక్‌చేస్తున్నారని అధికారులు సీఎం ద ృష్టికి తీసుకువెళ్ళారు. అయితే వీటికి సమీపంలో ఉన్న రీచ్‌ల్లో బుకింగ్‌కు అవకాశం ఉండాలని సీఎం జగన్ సూచించారు. ఆమేరకు వెబ్‌సైట్లో మార్పులు, చేర్పులకు సీఎం సూచనలు చేశారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉండకూడదన్న సీఎం ఇసుక సరఫరాకు అవాంతరాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు ఇసుక లభ్యతను మరింత పెంచుతామన్న అధికారులు తగిన ప్రత్యామ్నాయాలను అందుబాటులో ఉంచుకుంటా మని చెప్పారు. సగటున రోజుకు 80వేల టన్నులు ఇసుక విక్రయిస్తున్నామన్న అధికారులు , తరువాయి 2లో..

## విశాఖ మెట్రో ఫైనాన్షియల్ బిడ్ రద్దు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం మెట్రో ఫైనాన్షియల్ బిడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఎస్సెల్ ఇన్‌ఫ్రా కన్సార్షియం సింగిల్ బిడ్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. నూతన డీపీఆర్ సిద్ధం చేసేందుకు కొత్త కన్సెల్టెంట్‌కు బాధ్యతలు అప్పగించింది. ఓపెన్ టెండర్ ద్వారా విశాఖ మెట్రోకు కొత్త టెండర్‌కు నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు టెండర్ల ప్రక్రియ నిర్వహణకు అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సన్నద్ధం అవుతున్నారు. కాగా ఇన్నాళ్లు ఆలోచనలు, ప్రతిపాదనలు, డిజైన్లలో మార్పులు, డీపీఆర్‌లో చేర్పులతోనే కాలయాపన జరగడంతో ఒకానొక సమయంలో నగరానికి మెట్రో గగనమే అనే ఆలోచనకి ప్రజలు వచ్చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌లోనే విశాఖ మెట్రో ప్రస్తావన తీసుకొచ్చింది. దీంతో మెట్రో ప్రాజెక్టుకి పునరుజ్జీవం వచ్చింది.

2015-16 ఆర్థిక సంవత్సర ప్రారంభంలో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు తెరపైకి వచ్చింది. ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు ఈ బాధ్యతల్ని అప్పటి ప్రభుత్వం అప్పగించింది. మూడు కారిడార్లతో డీపీఆర్‌ని సిద్ధం చేశారు. మొత్తం రూ. 12,500 కోట్లు ప్రాజెక్టుగా డిజైన్ చేశారు. 2016-17లో ఈ ప్రాజెక్టుని పీపీపీ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ సొంతంగానే ప్రతిప్రాజెక్టు చేపట్టిన నేపథ్యంలో పీపీపీ విధానంలోకి వెళ్లడంతో సదరు కార్పొరేషన్ పక్కకు తప్పుకుంది. దీంతో ఈ బాధ్యతల్ని అమరావతి మెట్రోరైల్ కార్పొరేషన్(ఏఎంఆర్‌సీ)కి అప్పగించిన విషయం తెలిసిందే.

## 'విజయనగరంలో కర్ఫ్యూ రావడానికి ఎవరు బాధ్యులు'



విజయనగరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం.. అభివ ృద్ధి, సంక్షేమమని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. జిల్లాలో నిర్వహించిన ద్విశత శంకుస్థాపనల మహోత్సవంలో మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత అక్టోబర్‌లో వంద పనులకు రూ. 11 కోట్లతో శంఖుస్థాపనలు చేశామని ఆయన తెలిపారు. ఇప్పుడు రూ. 22 కోట్లతో రెండు వందల పనులకు శంఖుస్థాపనలు చేయడం ఆనందించదగ్గ విషయమని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. త్వరలో రూ. 25 కోట్లతో అభివ ృద్ధి పనులు జరగుతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న వనరులకు అనుగుణంగా తరువాయి 2లో..

### పెండింగులో ఉన్న అర్జీలన్నింటినీ అధికారులు

## వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం: వివిధ శాఖలలో పెండింగులో ఉన్న అర్జీలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరు అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా కలక్టరు మాట్లాడుతూ పలు శాఖలకు వచ్చిన గ్రీవియన్స్ పిటిషన్స్ లో గడువు తీరిన దరఖాస్తులు పెండింగులో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా సోమవారం స్పందన కార్యక్రమానికి కొందరు అధికారులు హాజరుకాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. సోమవారం ఏ అధికారి క్యాంపులకు వెళ్లరాదని తప్పని సరిగా స్పందన కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. జిల్లా అధికారి కాకుండా ఇతర అధికారులను, సిబ్బందిని స్పందనకు పంపరాదన్నారు. ఈ సందర్భంగా కలక్టరు వివిధ శాఖల క్రింద గడువు తీరిన దరఖాస్తులు పెండెన్సీ విద్యుత్ శాఖ -15, సివిల్ సప్లైస్ -40, వైద్య ఆరోగ్యశాఖ - 35, జిల్లా పరిషత్ - 26, ఎండోమెంట్ -19, భూగర్భగనుల శాఖ -72, జి.వి.యం.సి -24, ఐ.సి.డి.ఎస్ -13, పెండింగులో వున్నాయని ఆ శాఖల అధికారులు ఈ విషయంపై అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఈరోజు పూర్తి గావించాలన్నారు. ఇవి కాక గడువు పరిధిలో వున్న వాటిని కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. తరువాయి 2లో..

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

### రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని



తాడేపల్లి: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని హెచ్చరించారు. ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే 8309887955 వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. మంత్రి పేర్ని నాని సోమవారం తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రోజువారీ ఆర్టీసీ సర్వీసు ఒక్క పైసా కూడా పెంచలేదని, కేవలం స్పెషల్ సర్వీసుల్లో మాత్రమే 50 శాతం






# వై.యస్.ఆర్ కంటి వెలుగుతో విద్యార్థుల జీవితాల్లో సంపూర్ణ వెలుగు

## - మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : డా. వై.యస్.ఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా విద్యార్థుల జీవితాల్లో సంపూర్ణ కంటి వెలుగు రావడం హర్షదాయకమని మాజీ మంత్రి, శ్రీకాకుళం శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు అభివర్ణించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో డా. వై.యస్.ఆర్ కంటి వెలుగు రెండవ దశ ( నవంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డా. వై.యస్.ఆర్. కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రెండు దశల్లో కంటి పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. అవసరమైన మేరకు విద్యార్థులకు శస్త్రచికిత్సలు నిర్వహించి వారి జీవితాల్లో సంపూర్ణ వెలుగును తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకం వలన ఎందరో విద్యార్థుల దృష్టి లోపాలను సవరించడమే కాకుండా ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయడం ద్వారా శాస్వత అంధత్వానికి గురికాకుండా కాపాడినట్లు అయిందని వివరించారు. మొదటిదశలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దృష్టి లోపాలు మరియు వివిధ కంటి సమస్యలు కలిగిన విద్యార్థులు 26,679 మందిని గుర్తించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 3,668 మందిని అధికారులు గుర్తించారని, వీరందరికి పరీక్షలను నిర్వహించి 1,750 మంది విద్యార్థులకు ఉచిత కళ్లద్దాల కొరకు సిఫారసు చేయడం జరిగిందని తెలిపారు. 850 మంది విద్యార్థులకు మెరుగైన కంటి పరీక్షల కొరకు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ( రిమ్స్ )కు సిఫారసు చేయడం జరిగిందని, దశల వారీగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని వివరించారు. ఇటువంటి పథకం మరే ఇతర రాష్ట్రాలలో లేదని అభివర్ణించారు. మండల విద్యాశాఖాధికారి జి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పురపాలక సంఘం మాజీ చైర్మన్ అంధవరపు వరహా నరసింహం (వరం), యం.వి.పద్మావతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వై.వి.సూర్యనారాయణ, ఆర్.బి.యస్.కె జిల్లా సమన్వయకర్త డా. జె.కృష్ణమోహన్, ఆఫ్తాలమిక్ అధికారి యం.ఆర్.కె.దాస్, కంటి వెలుగు ఆఫ్తాలమిక్ అసిస్టెంట్లు బి.వినీత, పి.ఈశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయులు యం.వాగ్దేవి, జి.రాజేంద్రప్రసాద్, పి.హెచ్.ఎన్. విజయప్రభ, జి.ఇందిర, గురుగుబెల్లి లోకనాథం, మామిడి శ్రీకాంత్, డా.పైడి ఉమామహేశ్వరరావు, అంధవరపు సూరిబాబు, సాధు వైకుంఠరావు, చల్లా అలివేలు మంగ, కామేశ్వరీ, మండవిల్లి రవి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్




ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం : రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్య మంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సుమారు 3వేల మంది నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, పలు విద్యాసంస్థల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి విశేష స్పందన లభించింది. స్థానిక సిబిఎన్ కాంపౌండ్ నుంచి పోలీస్‌స్టేషన్, కృష్ణాబజారు, అబీద్‌సెంటర్, పాల్‌ఘాట్ సెంటర్, ఆర్డీవో కార్యాలయం, శ్రీకన్య జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ముఖ్య మంత్రి కృషి చేస్తున్నారన్నారు. అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమౌతుం దన్నారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి ముందు చూపుతో ప్రణాళికబద్ధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. గతంలో హైదరాబాద్ రాజధానిగా ఉన్నప్పుడు అక్కడే అధికంగా పెట్టుబడులు పెట్టి మిగతా ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం వలన ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాజధాని ప్రకటించడంతో విశాఖజిల్లాలో ప్రతీ ఒక్కరూ సిఎంకు ధన్యవాదాలు తెలియ జేయాలని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతమని ప్రపంచ స్థాయి సదుపాయాలు ఉన్న విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేయడం వలన అభివృద్ధి వేగవంతమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, పార్టీ నాయకులు అంకంరెడ్డి జమీలు, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, గొలుసు నర్సింహమూర్తి, శీరంరెడ్డి సూర్యనారాయణ, గిరిబాబు, నాని, భేతిరెడ్డి విజయ్‌కుమార్, కర్రి శ్రీనివాసరావు, ఆరుగొల్లు రాజుబాబు, అధికారి కన్నారావు, నియోజకవర్గంలోని వాలంటీర్లు, వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జనవరి 6న ముక్కోటి ఏకాదశి

భీమునిపట్నం: భీమిలి సౌమ్యగిరిపై వెలసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జనవరి 6న ముక్కోటి ఏకాదశి వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి పర్వదినాన ఆరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వంశపారంపర్య అర్చకులు శ్రీమాన్ రొంపిచెర్ల సింగరాచార్యులు,రొంపిచెర్ల కృష్ణమాచార్యులు తెలిపారు. ఆ రోజు తెల్లవారు జామున 2.30 కు స్వామివారి కి పంచామృత అభిషేకం, ఉత్తర ద్వారదర్శనం, సాయంత్రం 5గంటలకు దీపోత్సవం జరగనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమం కు భక్తులు విచ్చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# భీమిలి జామియా మసీద్ నూతన కమిటీ



భీమునిపట్నం: భీమిలి జామియా మసీద్ కార్యవర్గ ఎన్నిక జామియా మసీద్ నూతన కమిటీ ఎన్నిక జామియా మసీద్ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన కమిటి అధ్యక్షుడు గా షేక్ బషీర్, కార్యదర్శి గా అస్లాంఖాన్ (సైను), కోశాధికారిగా సయ్యద్ జమాలుద్దీన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని మత పెద్దలు సభ్యులు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మసీద్ సంక్షేమం కోసం తమవంతు కృషి చేస్తామని తెలిపారు.



జై మరిడమ్మ ది. 30-12-2019 న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 138 రోజులకు గాను 8,14,681/- మరియు బంగారం 7.గ్రా 800 మిల్లీ. గ్రా,, వెండి 532 గ్రాములు వచ్చినది. ఇందు ఆలయం చైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ గారు, శ్రీ వి. ఎల్. ఎన్. రెడ్డి గారు తనిఖీదారు, కాకినాడ, శ్రీనివాస భక్త మండలి , పెద్దాపురం వారు మరియు ఆలయ వేద పండితులు, ఆసాదులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సాగుదార్లకు పట్టాలివ్వాలని ధర్నా

కోటవురట్ల : మండలంలో లింగాపురం, జగ్గంపేట, కోటవురట్ల గ్రామాల్లో బంజరు భూములు సాగుదార్లకు పట్టాలివ్వాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అసైన్డ్ కొండ భూమి సాగు చేసుకుంటూ జీవిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డేవిడ్‌రాజు, మండల వ్యవసాయ సంఘ అధ్యక్షులు ఎం.అర్జున, ఎం.చిన్నమ్మి, శాంచమ్మ, రాజేశ్వరి, అప్పలనర్స, రమణమ్మ, లక్ష్మి, ఎం.అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలకల్లా ఎన్.ఏ.డి అప్పర్ రోటరీ సిద్ధం



వి.ఎం.ఆర్డీఏ : ఫిబ్రవరి నెలకల్లా ఎన్.ఏ.డి అప్పర్ రోటరీ సిద్ధం చేయాలని విఎంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వరరావు అధికారులకు, గుత్తేదార్లకు ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఎన్.ఏ.డి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల ప్రగతి పై గుత్తేదారుని ఆరా తీశారు. ఎన్.ఎస్.టి.ఎల్ , ఎయిర్పోర్టు వైపు మిగిలి ఉన్న 4 ప్రత్యేక నిర్మాణాలు (పీర్ కాప్స్) జనవరి 10 నాటికి పూర్తి అవుతాయని గుత్తేదారు వివరించారు. గెడ్డర్లు, శ్లాబ్ తదితర పనులు, జనవరి 24 కి పూర్తి చేస్తామని న్నారు. పనుల ఆలస్యా నికి కారణాలను అడుగగా తాటిపూడి రిజర్వాయర్ మైన్ పైప్ లైన్ ఫౌండేషన్‌కు అడ్డంకిగా ఉందని, దానిని ప్రస్తుతం దారి మళ్ళించడం జరిగిందని ఇక పై పనులు వేగవంతం అవుతాయని వివరించారు. గెడ్డర్లకు హై టెన్షన్ వైర్లు అడ్డంకిగా ఉన్నయని, గెడ్డర్ల ఏర్పాటు సమయం లో విద్యుత్ నిలిపివేయాలని కోరామని దానివలన గెడ్డెర్ల పనులు వేగవంతం అవుతాయని అన్నారు. ఈ.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి నాగలక్ష్మి తో కమిషనర్ కోటేశ్వర రావు విద్యుత్ నిలుపుదల పై మాట్లాడగ, రెండు రోజులు నిలిపడానికి ఆమె అంగీకరించారు. ఎక్కువ మంది కార్మికులను, యంత్రాలను వినియోగించి పనులు వేగంగాన్ జరిగేలా చూడాలని ఫిబ్రవరి రెండవ వారం లో వాహనాలను అనుమతించేలా పనులు జరగాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట ఎస్.ఈ. రామ్మోహన్ రావు, ఈ ఈ, డి.ఈ. లు హాజరైనారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీలో ఇసుక డోర్ డెలివరీ

సెప్టెంబరు 5 నుంచి ఇప్పటివరకూ బుక్ చేసుకున్న ఇసుక 43.7 లక్షల టన్నులు అని సీఎం ద ృష్టికి తీసుకువెళ్ళారు. స్టాకు యార్డుల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇసుక 9.6 లక్షల టన్నులు అని పేర్కొన్నారు . ఇక వచ్చే వర్షాకాలాన్ని ద ృష్టిలో ఉంచుకుని తగిన ప్రణాళికతో వ్యవహరించాలన్న సీఎం ఫిబ్రవరి నుంచి జూన్ వరకూ నాలుగు నెలల్లో నెలకు 15 లక్షల టన్నులు చొప్పున వర్షాకాలంలో పనులకోసం రిజర్వ్ చేయాలని సీఎం ఆదేశించారు. సుమారు 60లక్షల టన్నుల ఇసుకను స్టాక్ చేసుకోవాలన్న సీఎం ఈ ఏడాది ఇసుక కోసం రాష్ట్రంలో తలెత్తిన సమస్య భవిష్యత్ లో ఉండకుండా చూసుకోవాలని అన్నారు . ఇసుకను సరఫరాచేస్తున్న అన్ని వాహనాలకూ జీపీఎస్ పెట్టారా? లేదా? అన్నదానిపై సీఎం ఆరా తీశారు.9020 వాహనాలకు జీపీఎస్ అమర్చామని అధికారులు సీఎంకు తెలిపారు. అంతే కాదు మద్యం, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఏర్పాటవుతున్న చెక్‌పోస్టులపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే 20వ తేదీనాటికి చెక్‌పోస్టుల ఏర్పాటు, సీసీ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్, ఇసుక డోర్ డెలివరీ ప్రారంభం కావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు . ఇప్పటికే 349 చెక్‌పోస్టుల ఏర్పాటు చేసిన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా చెక్ పోస్టులను ఏర్పాటు చెయ్యటం త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు . ఇక ఆయా చెక్ పోస్ట్ ల నుండి లైవ్‌స్ట్రీమింగ్ కమాండ్ కంట్రోల్ రూంకు రావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## పెండింగులో ఉన్న అర్జీలన్నింటినీ అధికారులు

# వెంటనే పరిష్కరించాలి

ప్రతీ సోమవారం ఉ. 9 నుండి 10 గం .ల వరకు ఈ విషయముపై సమీక్ష ఉంటుందన్నారు. తదుపరి కలక్టరు నవశకం, ఆరోగ్య శ్రీ, కాపు నేస్తం, రైతు భరోసా, అమ్మవొడి, తదితర సంక్షేమ పథకాల క్రింద వచ్చిన దరఖాస్తులు, వాటి పరిశీలన, సర్వే నిర్వాహణ, కంప్యూటరీకరణ, పెండెన్సీ తదితర అంశాలపై ఆయా శాఖలధికారులతో సమీక్షించారు. 'నవశకం' కార్యక్రమాలు అమలు చేసే శాఖలు డేటాను శతశాతం కంప్యూటరీకరణ గావించాలన్నారు. లబ్దిదారుల వివరాలను సర్వే చేసిన తదుపరి స్పష్టంగా అప్ డేట్ లేదా రిజెక్టెడ్ జరగాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి, డి.ఆర్.ఒ.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు: పెద్దిరెడ్డి

విధించిందని వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు 389 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని ఇసుక రీచ్‌లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, కమాండ్ కంట్రోల్ రూం ద్వారా ఇసుక రీచ్‌లను పర్యవేక్షిస్తామని తెలిపారు.

# 'విజయనగరంలో కర్ఫ్యూ రావడానికి ఎవరు బాధ్యులు'

రాష్ట్ర వ్యాప్తంగా అభివ ృద్ధి పనులు చేస్తామని ఆయన అన్నారు. గతప్రభుత్వంలో పదవులు, నిధులు ఉన్నా అభివ ృద్ధి ఆలోచన వారికి లేదని బొత్స మండిపడ్డారు. గత పాలకులకు దోచుకోడమే తప్ప మరో లక్ష్యం లేదని ఆయన ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపించారని ఆయన ఎద్దేవా చేశారు. ఉగాదికి పట్టణంలో ఇళ్ళు లేని వారికి ఇల్లు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. నిపుణుల కమిటీ సలహాలతో ముందుకు వెళ్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. కానీ చంద్రబాబు, అశోక్ గజపతి రాజు లాంటివారు ఓర్వలేకపోతున్నారని బొత్స మండిపడ్డారు. చంద్రబాబు, అశోక్ గజపతిరాజు వంటివారు అభివ ృద్ధి చేయలేక పోగా విమర్శలకు దిగడం సరికాదన్నారు. రాజధాని ఎక్కడ ఉన్నా మాకు ఇబ్బంది లేదు కానీ రాష్ట్ర పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. లక్ష తొమ్మిది వేల కోట్లతో రాజధాని అభివ ృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని బొత్స సత్యనారాయణ తెలిపారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని.. వాటిని అభివ ృద్ధి చేయలన్నది ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇప్పటికైనా టీడీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలు ఎందుకు టీడీపీని పక్కన పెట్టారో ఆలోచించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం సమసమాన అభివ ృద్ధి అని.. అన్ని ప్రాంతాలను అభివ ృద్ధి చేయాలన్నది తమ బాధ్యతని ఆయన తెలిపారు. టీడీపీ నేతలు అభివ ృద్ధికి వ్యతిరేకమని ఆయన మండిపడ్డారు. 2014కి ముందు విజయనగరంలో కర్ఫ్యూ రావడానికి ఎవరు బాధ్యులు అని ఆయన ప్రశ్నించారు. రోశయ్య సీఎంగా అఖిలపక్షం సమావేశంలో టీడీపీ విభజనకి మద్దతు తెలిపిందా లేదా చెప్పాలని డిమాండ్ చేశారు.

# అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

పెంచినట్లు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ..'జనవరి 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులందరూ ప్రభుత్వ ఉద్యోగులు. చంద్రబాబు నాయుడు ఆర్టీసీ విలీనం అసాధ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి చూపించారు. ఆర్టీసీపై ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రజా నాయకుడు జగన్. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న దమ్మున్న ముఖ్యమంత్రి జగన్' అని అన్నారు.

# విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ

నాతవరం: సరుగుడు గ్రామంలో అమ్మ సేవా సంఘం అధ్యక్షులు అక్కయమ్మ ఆధ్వర్యంలో పేరూరి బుల్లిదొర, పేరూరి శంకరరావు సహకారంతో పిల్లలకు పెన్నులు, పుస్తకాలు, పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి సరుడుగు గ్రామ చుట్టుపక్కల వారు అధికంగా సంఖ్యలో వచ్చారు. సుమారు 300 మందికి అన్నదానం చేశారు. 100 మందికి పెన్నులు, పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.కామేశ్వరరావు, ఎ.రాంబాబు, పెయ్యల రాజులు, బి.కృష్ణ, పేరూరి రాయుడు, సిహెచ్.కొండబాబు, శ్రీనివాసరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డెన్ భర్తను విధుల నుంచి తొలగించాలి

నర్సీపట్నం: నర్సీపట్నం ఎస్టీ3 హాస్టల్ విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తివంచిన వార్డెన్ భర్త గణబాబును విధుల నుంచి తొలగించాలని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినులు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ వార్డెన్‌ను, వార్డెన్ భర్తను ప్రభుత్వ విధుల నుంచి తొలగించాలన్నారు. వార్డెన్ భర్త గణబాబు పై కేసు వేసి దర్యాప్తు చేయాలన్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులందరికి ఒక విద్యార్థుల కమిటి వేసి వాళ్ల తరపు నుంచి మెనూ అమలు జరిగేలా చేయాలన్నారు.

ఎస్టీ3 విద్యార్థులకు సొంత భవనాలు కావాలన్నారు. గణబాబు నుంచి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్డీవో లక్ష్మిశివజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన ఫెడరేషన్ సభ్యులు

నర్సీపట్నం: నర్సీపట్నం ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.లక్ష్మిశివజ్యోతిని సోమవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో జోగునాధునిపాలెంలో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. దీనికి ఆర్డీవో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏపిబిజెఎ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పి.నాయుడుబాబు, ఫెడరేషన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బి.ప్రసాద్, పి.మల్లేశ్వరరావు, సీనియర్ జరల్నిస్టులు అబ్దుల్ ఖాదర్, ఎంవి.రమణ, విజయ్, జి.రాజు, ఆర్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

# హేతుబద్ధ ఆలోచనలకు సైన్స్ ఉపకరిస్తుంది

## - సైన్స్‌తో దేశ ప్రగతి సాకారం అవుతోంది - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : హేతుబద్ధ ఆలోచనలకు సైన్స్ ఉపకరిస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి. 107వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనడానికి వెళుతున్న ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సైన్స్‌తోనే దేశ ప్రగతి సాధ్యపడుతంఉదన్నారు. సైన్స్ అనువత్తరాలు టెక్నాలజీ అభివృద్ధికి ఉపకరిస్తాయన్నారు.

ప్రాథామిక శాస్త్రాలు ఎంతో ప్రధానమన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించడానికి ఉపకరిస్తుం దన్నారు. దేశ వ్యాప్తంగా బోధన రంగంలో అపార అవకాశాలు ఉన్నా యన్నారు. వీటిని అందిపుచ్చుకునే విధంగా యువత సిద్ధం కావాల న్నారు. ప్రతిభ ఆధారంగా నేడు నియామకాలు జరుగుతున్నా యన్నారు. ప్రతిభను సంపదగా చేసుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి అభ్యసనాన్ని ఆనందంగా నిర్వహించాలన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొనడం అరుదైన అవకాశమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం.వి.ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామా రావు, ప్రిన్సిపాల్ ఏ.బాల క్రిష్ణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనవరి 5 నుంచి ఏపిసెట్ సర్టిఫికేట్ల పరిశీలన

## మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాసరావు



ఏయూ : రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2019 సర్టిఫికేట్ల పరిశీలన జనవరి 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఏపిసెట్ మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫీకేట్లతో కౌన్సెలింగ్ కేంద్రాలకు నిర్ధారిత తేదీలలో హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

**నాలుగు కేంద్రాలు ఏర్పాటు....**

సర్టిఫీకేట్ల పరిశీలకు ఏయూ దూరవిద్య కేంద్రం ఎదురుగా ఉన్న ఆన్‌లైన్ అడ్మిషన్ కేంద్రం, గుంటూరులోని ఏఎన్‌యూ క్యాంటీన్ పైభాగంలో ఉన్న ఏపి హెల్ప్‌లైన్ సెంటర్, అనంతపురంలో ఎస్‌కెడి విశ్వవిద్యాలయం మహాత్మ జ్యోతిరావు పూలే భవనంలో, తిరుపతి ఎస్‌వి వర్సిటీలో జువాలజీ విభాగాధిపతి కార్యాలయంలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు.

అభ్యర్థులు తమ వెంట పదోతరగతి, జనన దృవీకరణ పత్రం, పీజీ ప్రావిజనల్, ఓడి సర్టిఫికేట్, పీజీ మార్కుల జాబితాలు, ఇటీవల తీసుకున్న కుల, ఇడబల్యూఎస్ సర్టిఫికేట్, దివ్యాంగులు సర్టిఫికేట్, నాలుగు ఫోటోలు తమ వెంట తీసుకు రావా లన్నారు. దివ్యాంగులందరూ 8వ తేదీ ఉదయం 10 గంటలకు సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని సూచించారు.

**కౌన్సెలింగ్ తేదీలు... :** జనవరి 5వ తేదీన ఆంత్రొపాలజీ, హిస్టరీ, కెమికల్ సైనక్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ ండ్ అప్లికేషన్స్, 6వ తేదీన ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లీషు, ఎర్త్, అట్మాస్ఫియరిక్, ఓషన్ అండ్ ప్లానిటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంట్ సైన్స్, జియోగ్రఫీ, హిందీ, జర్నలిజం, లా కోర్సులకు, 7వ తేదీ లైఫ్ సైన్స్, లైబ్రరీ సైన్స్, మేనేజ్‌మెంట్, మేథమేటిక్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులకు, ఫిజికల్ సైన్స్, 8వ తేదీన ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, సోషియాలజీ, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, విజువల్ ఆర్ట్స్ కోర్సులకు సర్టిఫికేట్‌ల పరిశీలన నిర్వహిస్తారు.

# త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలపై సమీక్షా సమావేశం



భీమునిపట్నం : త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలపై గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు భీమిలి క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని అన్నారు.. నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.. పేద, బలహీన వర్గాలతో పాటు అన్నీ వర్గాల వారికి ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్న సేవలు, అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించాలన్నారు. అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందు తున్నాయో లేదో జాగ్రత్తగా పరిశీలించాలని.. అర్హులకు అందక పోతే వెంటనే స్పందించాలని చెప్పారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటిని అదికారుల దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారమయ్యే విధంగా చూడాలని చెప్పారు. ప్రజలకు నాయకులంతా అందుబాటులో ఉండి సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ ద ృష్టికి టేసుకు రావాలని, వాటిపై వెంటనే స్పంధిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

### డయల్ యువర్ కమిషనర్‌కు 17 ఫిర్యాదులు



విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 17 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి 7, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి 3, ఐదవ జోన్‌కు సంబంధించి 2, ఆరవ జోన్‌కు సంబంధించి రెండు, ప్రాజెక్టు డైరక్టర్ (యుసిడి) విభాగంకు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

### మీసేవ కేంద్రాలు తెరిపించాలి

నాతవరం : మీ సేవ కేంద్రాలను వెంటనే తెరిపించి సామాన్య ప్రజలు ఇబ్బందులు లేకుండా చూడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు లాలం వెంకటరమణారావు కోరారు. నాతవరం మండలంలో గత 11 రోజుల నుంచి ఈ సేవ కేంద్రాలు మూసివేసి ఉండటంతో విద్యుత్ బిల్లులు చెల్లింపునకు, విద్యార్థులకు కుల దృవీకరణ పత్రాల కోసం, అలాగే వన్‌బి అడంగల్ కోసం ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కావున వెంటనే మీ సేవ కేంద్రాలు తెరిపించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే అధీప్ పై అసభ్యకరమైన పోస్టింగులు పెట్టిన వ్యక్తులుపై ఫిర్యాదు



పరవాడ : పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పైసోషల్ మీడియా వేదికగా కొంత మంది అసభ్యకర, అభ్యంతరకర, దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం పోలీసు కమీసనర్ రాజీవ్ కుమార్ మీనాకు సోమవారము రాష్ట్ర వై.ఎస్.ఆర్ పార్టీ సంయుక్త కార్యదర్శి భగవాన్ జయరామ్, రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు,పెందుర్తి మండల పార్టీ అధ్యక్షుడు నక్క కనకరాజు, వార్డ్ అధ్యక్షుడు ఎల్.బి.నాయుడుకలిసి ఫిర్యాదు చేశారు. ఇటువంటితప్పుడు పోస్టింగులు పెట్టిన వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని కోరారు.

# మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం


డాక్టర్ సృజనను సత్కరించిన శ్రీనుబాబు, నారాయణ్, అనూరాధ

విశాఖపట్నం : మున్సిపల్ కమిషనర్ జి.సృజనకు ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగర శాఖ సోమవారం ఘనంగా సన్మానించింది. 2019లో జీవీఎంసీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు సౌకర్యాల కల్పన, స్మార్ట్‌సిటీ, ఇతర ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వహించిన డాక్టర్ జి.సృజనను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి ఎస్.అనూరాధ, ఉపాధ్యక్షులు ఎన్.రామకృష్ణ, ఇతర ప్రతినిధులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. 2020లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అద్భుతమైన విజయాలు సాధించాలని విశాఖను మరింతగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ సృజన కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యతనివ్వండి


## - జివియంసి స్పందనకు 102 ఫిర్యాదులు - కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : స్పందనలో నమోదైన ఫిర్యాదుదారులను సందర్శించి ఎన్ని రోజులలో పరిష్కరిస్తారన్నది తెలియజేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వ హించే స్పందన కార్యక్రమానికి మొత్తం 102 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 16, ఒకటవ జోన్‌కు సంబంధించి 13, మూడవ జోన్‌కు సంబంధించి 3, నాలుగవ జోన్‌కు సంబంధించి 2 , ఐదవ జోన్‌కు సంబంధించి 55, ఆరవ జోన్‌కు సంబంధించి 11, అనకాపల్లి జోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 22, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 8, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 25, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి 2, ఇఇ(పి.ఎల్ అండ్ సి) కు సంబంధించి 2, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 35, యుసిడి విభాగానికి సంబంధించి 5, జె.డి మరియు ఎఫ్ఎ అండ్ ఎఓ (ఎఫ్ఎసి) కు సంబంధించి 3 పిర్యాదులు అందాయి.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే కోటిగుళ్ళ భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



కొయ్యూరు : మండలంలో పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరుకు పార్లమెంట్ సభ్యురాలు మాధవి సోమవారం మండలంలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముందుగా వెలగల పాలెం గ్రామంలో బీటీ రోడ్డును శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. బంగారంపేట గ్రామంలో రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అక్కడ గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రావనపల్లి గ్రామంలో గల సచివాలయాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు ప్రతి పనికి ఆఫీసుల చుట్టూ తిరగకుండా , అన్ని పనులుసచివాలయాల్లో చేసుకోవచ్చన్నారు. నడింపల్లిలో గల స్కూల్ కాంపౌండ్ వాల్ ప్రారంభించారు. అక్కడ నుండి కొయ్యూరు చేరుకుని, కొయ్యూరు నుండి మంప వెళ్లే మార్గంలో వంతెనల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరేలా చూడాలని కార్యకర్తలకు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గిరిజన ప్రాంతం అభివ ృద్ధికి వెనుకబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి గిరిజన ప్రాంత అభివ ృద్ధికి నిధులు కేటాయించి , గిరిజన ప్రాంత అభివ ృద్ధికి క ృషి చేస్తున్నారన్నారు . రాజధాని విషయమై జగనన్న తీసుకున్న నిర్ణయం సంతోషకరమన్నారు. అరుకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివ ృద్ధికి విద్య, వైద్యం, త్రాగునీరు, రోడ్లకు నిధులు కేటాయించి గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు, కార్యకర్తలంతా రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ జండా ప్రతి పంచాయతీలో ఎగరాలి అన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు కు విద్యతో పాటు. మంచి పోషకాహారం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో ఎస్ కే రెహమాన్, ట్రైబల్ వెల్ఫేర్ జె ఈ సుబ్బారావు, పి ఆర్ జే ఈ బసవేశ్వర రావు తో పాటు పలువురు మండల స్థాయి అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రసాదు బడుగు రమేష్, గొడ్డేటి మహేష్, జల్లి బాబులు, అప్పన్న వెంకటరమణ, గాడి సత్తిబాబు , వార నూకరాజు, సుమర్ల సూరిబాబు, తోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


నేవల్ ఆర్మమెంట్ డిపోట్
భీమునిపట్నం - 5363
ఫోన్: 08933-228663, ఫ్యాక్స్: 08933 - 2288664

**టెండరు ప్రకటన**

1. ఎన్ఎడి - భీమునిపట్నం, ఐఎన్ఎస్ కళింగ ప్రక్కన నేరెళ్లవలస గ్రామం - వైజాగ్ - భీమునిపట్నం బీచ్ రోడ్ వైపుగా జీడిపప్పు మరియు మామిడి చెట్లు అధిక ఉత్పత్తిని పెంపొందించేందుకు గాను జనరల్ మేనేజర్, నేవల్ ఆర్మమెంట్ డిపోట్ భీమునిపట్నం వారు సాగు అనుమతులు పొందేందుకు సీలు వేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. జీడిపప్పు, మామిడి (పిక్కలు మరియు పండ్లు) సాగు కోసం 30 జనవరి 2020 నుండి 3 జూలై 2022 (03 పంట సంవత్సరాలు కాలం) టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ఈ టెండర్లను స్వీకరించేందుకు ఆఖరు తేది 2 జనవరి 2020 మ.2 గం.ల లోపు నచ్చిన టెండర్లను అదేరోజు మ.5.00 గం.లకు తెరుస్తారు. ఆసక్తి గల వారు వెబ్‌సైట్‌ను దర్శించి అన్ని పని దినాలల అనగా 0 జనవరి 2020 నుండి 20 జనవరి 2020 లోపు కాలంలో సమాచార వివరాలను పొందవచ్చును. (శనివారం, ఆదివారం మరియు సెలవు దినాలులో తప్పా సమాచారాన్ని పొందవచ్చును. సమయం ఉదయం 9 గం.ల నుండి సా. 16.00 గం.లోపు జనరల్ మేనేజర్, ఎన్ఎడి-భీమునిపట్నం వారి అనుమతిని పొంది సమాచారం పొందవచ్చును.

2. నియమ నిబంధనలకు లోబడినవి టెండరు ఫారాలను రూ. 1000/- (వెయ్యి రూపాయలు మాత్రమే) తిరిగి ఇవ్వబడని వాపసు చేయబడదు) టెండరు ఫీజుగా 4(బి) క్లాజులో టెండరు ఫారాల ధరగా ధరావత్తు సొమము (ఇఎండి) రూ. 50,000/- (యాభై వేలు రూపాయలు మాత్రమే)ను డిమాండ్ డ్రాఫ్టు (డిడి) రూపంలో జనరల్ మేనేజరు, ఎన్ఎడి-భీమునిపట్నం వారి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకు నుండి జారీ చేయబడిన డిడిని నిర్ధిష్టమైన నింపిన టెండరు ఫారంతో జతపరచాలి.

3. ఎన్ఎడి - భీమునిపట్నం వారుకు మాత్రమే టెండర్లను సంబంధించిన అన్ని హక్కులు కలిగియుంటాయి. ఎటువంటి ఆర్థిక నిబంధనల్లో సడలింపులు, మార్పులు సర్వ హక్కులు ఎన్ఎడి-భీమునిపట్నం వారికి కలిగి ఉంటాయి. టెండర్ల మార్పు, రద్దు హక్కులు వారికి మాత్రమే ఉంటాయి.

4. ఎన్ఎడి భీమునిపట్నం వారు టెండర్లకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వీకరణలో జాప్యాలకు ఎటువంటి బాధ్యత వహించదు.

1. శ్రీ సుభ్రజ్యోతి డే
అసిస్టెంట్ మేనేజర్
ఎన్ఎడి భీమునిపట్నం
టెలీ: 08933 - 228602
మొబైల్: 833997802

2. బి. సుబ్బారావు
జూనియర్ మేనేజర్
ఎన్ఎడి భీమునిపట్నం
టెలీ: 08933 - 228663
మొబైల్: 833997806

సం/-
జనరల్ మేనేజర్
నేవల్ ఆర్మమెంట్ డిపోట్
భీమునిపట్నం - 531 163

davp 10702/11/0220/1920

# విజయభాను

## సంపాదకీయం

### తీవ్ర నిరసనలు

జాతీయ పౌర పట్టిక, పౌరసత్వ సవరణ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతుండగానే కేంద్ర ప్రభుత్వం జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్)కు తెరలేపింది. దీనికిగాను అవసరమైన నిధులను కూడా విడుదల చేసింది. జాతీయ జనాభా పట్టిక రూపకల్పనను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించి సెప్టెంబర్‌లో ముగిస్తామని ప్రకటించింది. ఇప్పటికే ఎన్‌ఆర్సీ, సీఏఏలపై ప్రతిపక్షాలతో పాటు, దేశవ్యాప్తంగా ప్రజా సమూహాల నుంచి వస్తున్న తీవ్ర నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో ఎన్పీఆర్‌కు, ఎన్‌ఆర్సీకి ఎలాంటి సంబంధం లేదని కేంద్రమంత్రులు చెబుతున్నారు. దేశ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందించేందుకే జాతీయ జనాభా పట్టిక అంటున్నా, ఇప్పటికే ఎదురైన అనుభవాల రీత్యా అనేక భయాలు వెన్నాడుతున్నాయి. జాతీయ పౌర పట్టిక సందర్భంగా ఏర్పడిన గందరగోళం, ఒక్క అస్సాం రాష్ట్రంలోనే లక్షలాది మంది పౌరపట్టికలో చోటులేకుండా పోవటం వంటి పరిణామాల నేపథ్యంలో కొత్తగా జాతీయ జనాభా పట్టిక మరెంత ఉత్పాతాన్ని తెస్తుందోనన్న ఆందోళన సర్వ త్రా వ్యక్తమవ్వటం సహజం. దీనికి గతంలో ప్రభుత్వపెద్దలే పదేపదే చెప్పిన మాటలే కారణం. 2024 ఎన్నికల నాటికి దేశవ్యాప్తంగా ఎన్‌ఆర్సీ చేపట్టి తీరుతామని, విదేశీయులను గుర్తించి దేశ సరిహద్దులు దాటిస్తామని చెప్పిన మాటలు ప్రజలెవరూ మర్చిపోలేకపోతున్నారు. దేశంలో ప్రస్తు తం ఉన్న పరిస్థితుల్లో, ఉన్న పరిస్థితిని చక్కదిద్ది, ప్రజల అనుమానాలను, భయాలను తీర్చకుండానే మరో పరీక్ష అన్నట్లుగా కేంద్రం వ్యవహరించటం సముచితం కాదు.

జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్) రూపకల్పనలో దేశంలోని సాధారణ నివాసుల వివరాలు సేకరిస్తారు. ఈ నివాసులు భారతీయ పౌరులై ఉండాల్సిన అవసరం లేదు. ఒక ప్రాంతంలో ఆర్నెల్లుగా నివసిస్తున్నవారు, లేదా వచ్చే ఆరు నెలలు, అంతకన్నా ఎక్కువకాలం అక్కడ ఉండదల్చుకున్న ప్రతి ఒక్కరూ ఈ నిర్వచనం పరిధిలోకి వస్తారు. ఇలా దేశంలో నివసిస్తున్నవారెవరైనా ఎన్పీఆర్‌లో నమోదుకు అర్హులు. ఎన్పీఆర్ కోసం పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్‌కా ర్డు, వారి తల్లిదండ్రుల జన్మస్థానం వివరాలు తెలియజేయాలి. అది తప్పనిసరి అని నిబంధనలు చెబుతున్నాయి. ఇవన్నీ గతంలో ఉన్న వాటికన్నా కొత్తగా పెట్టిన నిబంధనలు. అంతక్రితం వ్యక్తి పేరు, జెండర్, తల్లిదండ్రుల పేర్లు, కుటుంబ యజమానితో ఉండే సంబంధం, పుట్టిన తేదీ, జాతీయత, చేస్తున్న వ ృత్తి, చిరునా మా వివరాలు మాత్రమే అడిగేవారు. అయితే ఇప్పుడు 14 అంశాలతో కూడిన ఫారాన్ని పూర్తి చేయాలి. ఒకరకంగా ఆధార్‌కార్డుకు అవసరమైన వివరాలతో పాటు మరికొన్ని విస్త ృతపర్చి మరోసారి జాతీయ జనాభా పట్టిక కోసం సమర్పించాలి. ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం సంక్షేమ పథకాల లబ్ధి కోసం ఇన్నిసార్లు, పలువిధాలుగా వ్యక్తుల వ్యక్తిగత సమాచార సేకరణ ఎందుకోసం అన్నదే అందిరినీ తొలుస్తున్న ప్రశ్న. దీనికి ప్రభుత్వం దగ్గర సంత ృప్తికరమైన సమాధానం లేదు. కాకుంటే, గతంలో యూపీఏ ప్రభుత్వం 2010లో అమలులోకి తెచ్చిన జాతీ య జనాభా పట్టికనే, ఇప్పుడు నవీకరిస్తున్నామని ప్రభుత్వ పెద్దలు చెబుతుండటం గమనార్హం. చరిత్రలో వివిధ అవసరాల కోసం ప్రజల సంపూర్ణ వివరాలను సేకరించటం ఎప్పటినుంచో ఉన్నది. రాజుల కాలంలో, బ్రిటిష్ వలస పాలన కాలంలో ప్రజలనుంచి పన్నుల వసూలు కోసం నికరమైన లెక్క కోసమే జనాభా గణన చేసినట్లు చరిత్ర చెబుతున్నది. ఆ క్రమంలో మొదటిసారి బ్రిటిష్ హయాంలో 1872లో జనగణన నిర్వహించారు. ఆ లెక్క ప్రకారం ఇప్పుడు చేపడుతున్న జనగణన 16వది అవుతుంది. నివాసుల పూర్తి వివరాలు ఆధారాలతో సహా సేకరించే అవసరం 1999 కార్గిల్ యుద్ధ సమయంలో ఏర్పడింది. కార్గిల్ ప్రాంతంలోకి పాక్ సైనికులు చొరబడి సాధారణ దుస్తుల్లో ఉంటూ దేశంలో విచ్ఛిన్నకర కార్యక్రమాలకు పాల్పడిన దాఖలాలు కనిపించాయి. భారత సైనికులు పాక్ చొరబాటుదారులను ఏరివేస్తూ కార్గిల్ పోరులో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో కార్గిల్ ప్రాంతంలో నివసిస్తున్న ప్రతిపౌరుని సంపూర్ణ సమాచారంతో జనా భా పట్టిక అవసరమైంది. ప్రతిపౌరునికి గుర్తింపుకార్డు ఇవ్వాలన్న ఆలోచన వచ్చింది. అప్పటి వాజపేయి ప్రభుత్వం నియమించిన కార్గిల్ సమీక్ష కమిటీ కూడా ఈ సూచన చేసింది. అయితే విదేశీ సరిహద్దు రాష్ట్రాల్లో జనాభా పట్టిక చేపట్టాలన్న ఆలోచన దేశానికంతటికీ విస్తరించాలన్న నిర్ణయానికి దారితీసింది. అందుకోసం 1955 నాటి పౌరసత్వ చట్టాన్ని సవరించి బహుళ ప్రయోజన గుర్తింపు కార్డు (ఎంఎన్ఐసీ), జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్) ప్రాజెక్టులను చేపట్టారు. ఆ తర్వాతకాలంలో ఇది నత్తనడకన నడిచి, యూపీఏ హయాంలో నందన్ నిలేకని చీఫ్‌గా భారత ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ (యూఐడీఏఐ) ఏర్పడి ఆధార్‌కార్డుల జారీ ప్రారంభమైంది. ఇలా కాలానుగుణంగా అనేక సందర్భాల్లో ముందుకువచ్చిన జనాభా పట్టిక రూపకల్పన, కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయందాకా వచ్చింది.

## ఘనంగా ఎమ్మెల్యే పర్వత పుట్టిన రోజు వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం కొండ దిగువన దేవస్థానం చైర్మెన్ గెస్ట్ హౌస్ నందు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ గారిచే దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్ లు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,స్దానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా స్దానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్దానిక వైసీపీ నాయకులు రాయవరపు.భాస్కరరావు డీసీసీబీ డైరెక్టర్ శెట్టిబత్తుల కుమార్ రాజా, కొండపల్లి.అప్పారావు, దడాల.సతీష్,బిఎస్వీ ప్రసాద్,ధారా.వెంకటరమణ తదితరులు పాల్గొని వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్వత యొక్క రాజకీయ జీవితంలో వారికి ప్రజలు పట్ల ఉన్న అభిమానం మరియు అలాగే నియోజకవర్గంలోని ప్రజల కష్ట,సుఖాలలో వారి వెంట ఉండి అన్ని విధములుగా ఆదుకునే నాయకుడు అని,ఇలాంటి నాయకుడు ఎల్లప్పుడూ సుఖ,సంతోషాలతో నిండు నూరేండ్లు జీవించాలని సదా ఆ సత్యదేవున్ని కోరుకుంటున్నామని తెలిపారు.

పర్వత పుట్టిన రోజు సందర్భంగా పేదవారికి శీతాకాలం కావున100 దుప్పట్లు ను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో కొల్లు.చిన్న,బొబ్బిలి.వెంకన్న,అల్లాడ.సూరిబాబు,కొల్లు.గణేష్, మెరపల.చంద్రరావు,గుల్లా.దాసు,చిట్రా.చంద్రరావు,బండార ు.అర్జునరావు,తాటిపాక కృష్ణ,ఆర్లె.సూరిబాబు, చోడవరపు. సూర్య,కాకరాపల్లి.శ్రీను,కొత్త.సత్యనారాయణ,గొర్ల.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యపరీక్షలు




విశాఖపట్నం : స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో భాగంగా జి.వి.యం.సి లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగు తుందని అదనపు కమిషనర్ డా.వి.సన్యాసి రావు తెలిపారు. అరోగ్య పరీక్షలు నిర్వహించిన వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వారికి మందులను ఉచితంగా జివియంసి సమ కూర్చడం జరుగుతుందని తెలియ జేశారు. పారిశుధ్య కార్మికులు తమ జీవితాలను లెక్కచేయకుండా పరిసరా లను పరిశుభ్రంగా ఉంచడం కొరకు నిరంతరం వారు పనులుచేస్తున్నారన్నారు. వారు సేవలను గుర్తించి జివియంసి కళా ఆసుపత్రి వారి సౌజన్యంతో జోన్-2 పారిశుధ్య కార్మికులకు మెడికల్ హెల్త్ క్యాంపు నందు ఆరోగ్యపరీక్షలు జరిపారు. కళా ఆసుపత్రి ఎమ్.డి డా.రమణమూర్తి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు వారి ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించి నగర పరిశుభ్రతకు వారి తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి, ఎస్.ఎస్, ఎస్.ఐ, కన్సల్టెంట్ ఎన్‌యుహెచ్‌ఎమ్ ఆశావర్కర్స్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ సార్వభౌమత్వానికి శరణ్యం సిఏఏ




విశాఖపట్నం: భారతదేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు సిఏఏ పౌరసత్వ (సవరణ)చట్టం62019 శరణ్యమని, సిఏఏకు మద్దతుగా నిలవడం 137కోట్లు భారతీయుల బాధ్యత అని హ్యూమన్‌రైట్స్ సెల్ జాతీయ అధ్యక్షుడు కుప్పిలి రామకృష్ణ పిలుపునిచ్చారు. హ్యూమన్‌రైట్స్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సిఏఏ పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ సిఏఏకు హెచ్ఆర్‌సి పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. సిఏఏ రాజ్యాంగ విరుద్ధం కాదని, రాజ్యాంగం భారతదేశ పౌరులకు మాత్రమే వర్తిస్తుందని, ఇతర దేశాల నుండి అక్రమంగా చొరబడి అశాంతిని సృష్టించే దేశద్రోహులకు ఆశ్రయం కలిగించదన్నారు. ఈ చట్టం కొత్తగా పౌరసత్వాన్ని ఇవ్వడానికే కాదని, భారతదేశంలో పుట్టి పెరిగిన వారి పౌరసత్వాన్ని తొలగించదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌సి రాష్ట్ర అధికార ప్రతినిధి మీసాల రవీంద్రకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కదిరి రాము, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోన మంగయ్యనాయుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూడిపెద్ది శర్మ, ప్రతినిధులు కొణతాల వి.కె.శ్రీనివాసరావు, టి.కుమార్‌రాజు, బిఎంవి రమణారావు, గొట్టివాడ వెంకటేశ్వరరావు, వలిరెడ్డి శ్రీనివాసరావు, భోగాది స్వామినాయుడు, పురిజాల బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## భూసార పరిరక్షణ కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టు



గొలుగొండ : మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సోమ వారం జమ్మాదేవిపేట గ్రామం నందు రైతులకు 2019-2020 సంవత్సరం నందు నిర్వహించిన భూసార పరిరక్షణ కార్యక్రమం నందు పైలెట్ ప్రాజెక్టు నిర్వహించారు.

వ్యవసాయాధికారి మధుసూధన రావు మట్టి నమూనాలు సేకరించడం జరిగింది. దీనికి గాను భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన భూసార కార్డులను అనుసరించి రైతులకు ఉచితంగా యూరియా, సూపర్, పొటాష్‌లను ఎరువులను తగిన మోతాదులో రైతులకు సరఫరా చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణా ధికారి జి.రాజా రావు, విఎస్ సురేష్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : పుష్య ; తిథి: పంచమి ప.2.37; శతభిషం రా.12.38; ఉ.శే.వ.7.58వ. | **మంగళవారం 31-12-2019**

a **మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారు లకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

b **వృషభం :** రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

c **మిథునం :**వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పి స్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

e **సింహం :** బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శు భకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

f **కన్య :**కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

g **తుల :** ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం :** స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేష జాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

i **ధనుస్సు :** ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు.

j **మకరం :** వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

k **కుంభం :** ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెల కొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందు లంతగా ఉండవు.

# లలితా సహస్రనామం

## సంకీర్తన



లలితా సహస్రనామ స్తోత్రం వ్యాస ప్రోక్తం కాదు. అది సాక్షాత్తు లలితాదేవి యొక్క అనుగ్రహం చేత ఆమె యొక్క ఆజ్ఞ చేత వశిన్యాది దేవతలు పలికితే ఈ స్తోత్రం ప్రచారం లోకి వచ్చింది. ఈ నామాలని ఎవరు అనుసంధానం చేస్తారో ఎవరు ప్రతిరోజు ఈ లలిత సహస్ర స్తోత్రాన్ని చదువుతూ ఉంటారో వారి యందు నాకు ప్రీతీ కలిగి వారికి సంబంధించిన సమస్త యోగక్షేమాలను తానే స్వయంగా విచారణ చేస్తాను అని అమ్మవారు ఆనాడు ప్రతిన పూనింది. కాబట్టి కలియుగంలో మనకి లలిత సహస్రనామం వంటి సహస్రనామ స్తోత్రం లభించడం కేవలం భగవంతుని యొక్క నిర్హేతుక కృపాకటాక్ష వీక్షణం తప్ప అన్యము కాదు. ఇది తల్లి యొక్క పూర్ణాను గ్రహముగా మనకు అందినటువంటి స్తోత్రం. నామము అంటే పేరు. లలితా సహస్రనామ స్తోత్రము అని ఒక మాట అంటున్నాం.....కానీ బాహ్యంలో అది రహస్య నామా స్తోత్రం అనే విషయాన్ని కాసేపు పక్కన పెట్టండి. లలితా సహస్రనామ స్తోత్రం అని అవసరం అవతుందా!!! ఆవిడ పేరు లలిత అయతే ఆవిడని సహస్రము అంటే అనంతము అని పేరు. అనంతము అంటే లెక్కపెట్టలేనన్ని. సహస్ర శీర్ష వాదనా సహస్రాక్షీ సహస్రపాత్ అంటే ఖచ్చితంగా లెక్కపెట్టడానికి 1000 తలకాయలు ఉన్నది అని కాదు దాని అర్థం. అనంతమైన తలలు కలిగినది అని. అనంతమైన నామములు ఎందుకు ఉండాలి?? ఒక రూపం ఏర్పడితే ఆ రూపాన్ని గుర్తుపట్టి పిలవడానికి ఒక నామం అవసరం.

**మనసుతో పలకాలి:** భగవంతుడు/భగవతి ఒక సాకారమును దాల్చింది. అది దేవతల అదృష్టం, దేవతల వలన మనం పొందిన అదృ ష్టం. ఒకవేళ అమ్మవారి దగ్గరకు వెళ్లి పేరు పెట్టి అదే పనిగా లలితా.....లలితా.....లలితా..... అన్నామనుకోండి మనకి ఆవిడ గురించి ఏమైనా తెలుస్తుందా!!! తెలియదు. అలా ఒక 1000 సార్లు లలితా.....లలితా.....లలితా..... అంటే ఏమైనా ఉపయోగం ఉంటుందా!!! లేకపోతే అమ్మవారికి కొన్ని పేర్లు చెప్తే ఏమైనా తెలుస్తుందా... అంటే ఇది లౌకికంగా పేర్లు పెట్టి పిలవడం కాదు స్తోత్రము. నామములు గౌనములు. లలితా సహస్రనామ స్తోత్రం చదవడం అంటే లలితా సహస్రనామ స్తోత్రం కొన్నాళ్ళకి నోటికి వచ్చేసి అప్పచెప్పేయడము కాదు. లలితా సహస్రనామ స్తోత్రం చదివేటప్పుడు ఒక్కొక్క నామం చెప్తున్నప్పుడు ఒక్కొక్క గుణం ప్రకాశించినటువంటి కారణం చేత మననస్సును హత్తుకుని నిలబడి పోవాలి.ఏదో ఒక నామం దగ్గర ఒంటి మీద వెంట్రుకలు నిక్కపోడుచుకుని కన్నుల నీరు వచ్చుఇమ్మా!! ఇంత దయ కలిగిన దానివా తల్లీ.....ఇన్ని గుణములా..... ఈ గుణములన్ని మమల్ని అనుగ్రహించడం కోసమని ప్రకాశించినటు వంటి గుణములా....లేకపోతే అసలు గుణముల యొక్క అవసరం అసలు నీకేంటి....నీవు గుణాతీతమైనటువంటి వ్యక్తివి....నీవు అటువంటి తల్లివి. గుణములను ప్రకాశించేటట్టుగా అవసరం ఇచ్చారు. పిల్లాడికి అజ్ఞానం లేకపోతే, మన్నిచేటటువంటి గుణం అమ్మదెలా ప్రకాశిస్తుంది. పిల్లాడికి అజ్ఞానం ఉంది కాబట్టే అమ్మ దగ్గర దయా అనే గుణం ప్రకాశించింది. పిల్లవాడి దగ్గర అవిద్య ఉందికాబట్టి అమ్మవారు వాడ్ని జ్ఞానమంతుడ్ని చేయగలిగి నటువంటి ఔదార్యము, అటువంటి శక్తి అమ్మవారి యందు ప్రకాశించింది.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

2020 డైరీలు, క్యాలెండర్లు
హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్
కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

## లక్ష్య సాధనతో ముందుకు సాగు - మానసిక రుగ్మతలను తరిమికొట్టు

దేవరాపల్లి : లక్ష్య సాధనతో ముందుకు సాగినప్పుడే మానసిక రుగ్మతలను తరిమి కొట్టవచ్చునని మానసిక వైద్య నిపుణులు బి. రవి, భవాని, అన్నారు సోమవారం రైవాడ పంచాయతీ శివారు బేతపూడి కస్తూరిబా బాలికల పాఠశాలలో దేవరాపల్లి వైద్య అధికారిణి ఎస్. లలిత విద్యార్థుల్లో మానసిక రుగ్మతలను పోగొట్టేందుకు మానసిక వైద్య నిపుణులుచే విద్యార్థులకు కౌన్సిలింగ్ఇప్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు తెల్లవారు జామునే లేచి వాకింగ్ యోగా మొదలగు వ్యాయామాలు చేయటం వలన మనస్సు ఉల్లాసము, ఎక్కువగా పుస్తకాలు చదవడం వలన మేతస్సును సంపాదించుకోవచ్చు అని తద్వారా మానసిక రుగ్మతలను తరిమి కొట్టవచ్చునని ఆమె అన్నారు. కొంత మంది విద్యార్థులు ఒంటరితనాన్ని ఎక్కువగా ఇష్టపడతారని అటువంటివారు తన తోటి స్నేహితులతో కలిసి ఉల్లాసంగా గడిపితే వారి మానసిక రుగ్మతలను తరిమి కొట్టవచ్చునని ఆమె తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్. రామలక్ష్మి, కస్తూరిబా తదితరులు పాల్గొన్నారు.

LOSS OF PASPSORT
I, SHAIK AYUB, S/o. SHAIK HUSSAIN, Residing at 4-136, VIDYA NAGAR, BAJI JUNCTION, GOPALAPATNAM, VISAKHAPATNAM, AP PIN: 530027hereby declare that I lost my original Passport No. F9976011, Issued on 51 OCT, 2006 by Passport Office, Visakhapatnam, Valid upto: 4 OCT, 2016, while I was traveling by bike from my house Baji Junction to Gopalapatnam, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact
7680033276

CHANGE OF NAME
I, CHELLABOINA BALA RAMA MURTHY (Old name) S/o. CHELLABOINA NAGAIAH, R/O. D. No-2-31, Uttarapalem, Konithiwada post, West Godavari-534240. Changing my name from CHELLABOINA BALA RAMA MURTHY (Old name) to CHELLABOINA MANIKANTA BALA RAM (NEW NAME), henceforth I am being called as CHELLABOINA MANIKANTA BALA RAM (NEW NAME) for all purposes

CHANGE OF NAME
I, CHELLABOINA IAMBODARA (Old name) S/o. CHELLABOINA BALA RAMA MURTI, R/O. D. No-2-31, Uttarapalem, Konithiwada post, West Godavari-534240. Changing my name from CHELLABOINA LAMBODARA (Old name) to CHELLABOINA NAGAIAH (NEW NAME), henceforth I am being called as CHELLABOINA NAGAIAH (NEW NAME) for all purposes

PUBLIC NOTICE
This is for notice of the general public that a political party is proposed to be registered by the name of JANAJEEVAN PARTY (name of the party). The Office of the party is located at D. No. 1-225/4, Pavan Kumar Residence, GF-3, Susarla Colony, Baji Junction, VSP -27, Andhra Pradesh. This Party has submitted application to the Election Commission of India, New Delhi for its registration as Political Party under Section 29A of the Representation of People Act, 1951 - Names / Address of the office bearers of the Party are as follows :
**President / chairman : Kondala Koteswara Rao (Advocate)** D. No. 1-225/4, Pavan Kumar Residence, GF-3, Susarla Colony, Baji Junction, VSP-27, Andhra Pradesh.
**General Secretary / Secretary: kondala Mani Wlo. K. Papa rao** D. No. 1-225/1, Susarla Colony , Baji Junction, VSP-27, Andhra Pradesh.
**Treasurer: Kondala Pankaja Wlo. K. Koteswara Rao**
If any one has any objection to the registration of **JANA JEEVAN PARTY** (name of the proposed Party) they may send their Objection with reasons there of, to the Secretary (Political Party) Election Commission of India, Nirvachan Sadan, Ashoka Road, New Delhi - 110001 within 30 days of the publication of this notice.

## కొత్తగా పునర్నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభం



గాజువాక : కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా గంగవరం పోర్ట్ లిమిటెడ్ అందించిన రూ.8.5లక్షల నిధులతో దిబ్బపాలెం శ్రీ నగర్ ఆర్‌హెచ్ కాలనీలో కొత్తగా పునర్నిర్మించిన కల్యాణ మండపాన్ని గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగి రెడ్డి, గంగవరం పోర్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ సంబశివ రావు సమక్షంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో గంగవరం పోర్ట్ తీసుకుంటున్న కృషి అభినందనీయమని అన్నారు. మరింత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.బాలకృష్ణ (ఉపాధ్యక్షుడు (ఆర్అండ్ఆర్, సెక్యూరిటీ), వి. నాయుడు (ఉపాధ్యక్షుడు (అనుసంధానం మరియు భద్రత) మరియు దిబ్బపాలెం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



విశాఖసిటీ : శ్రీకాకుళం ఆదిత్య డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన ఎలక్ట్రో విజన్ 2019 పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు 150 మంది పోటీపడగా, స్థానిక గోపాలపట్నం ఆదిత్య కళాశాల విద్యార్థులు అనేక బహుమతులు గెలుచుకున్నారు. పోస్టర్ ప్రెజెంటేషన్ లో జి.శ్యామ్, బి.భరత్, ఎస్. జ్యోతి ప్రసాద్ లు ప్రథమ బహుమతిని, వక్తృత్య పోటీలో డి. సాయి చైతన్య తృతీయ బహుమతిని, మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లో బి. రమణమూర్తి, వి.రాకేష్, బి.ఎన్. భాస్కర్ విద్యార్థులు తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. మురళీమోహన్ రావు విద్యార్థులను ప్రశంసిస్తూ... నేటి జీవన విధానం అనునిత్యం ఎలక్ట్రానిక్స్ రంగంతో ముడిపడి ఉందని, ఎలక్ట్రానిక్స్ రంగంలో సరికొత్త ఆవిష్కరణల ద్వారా భవిష్యత్ కాలంలో విద్యార్థులు మెరుగైన అవకాశాలు పొందవచ్చని తెలియజేశారు.ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి శివశంకర్ గారు, వైస్ ప్రిన్సిపాల్ డి.వి.వి ఫణికుమార్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# పట్టాదారుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



అచ్యుతాపురం : మండలంలోని పూడిమడక గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూములలో ఏపీఐఐసి వారి పేరు మీద నమోదు చేయబడిన భూములను పట్టాదారుల పేర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని టీడీపీ నాయకులు ఉమ్మిడి జగన్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్పందన కార్య క్రమంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పూడి మడక రెవెన్యూ పరిధిలో ఉన్న కొంత భూమిపై 4(1) ప్రకటిం చడంతో రైతులు వ్యతిరేకించి హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే ఇచ్చిందన్నారు. అయితే రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గత 8నెలలుగా అన్‌లైన్‌లో పట్టా దారుల వివరాలను తొలగించి ఏపీఐఐసి వారి పేరు నమోదు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌ను కలవడంతో ఆయన స్పందించి రైతులకు న్యాయం చేస్తానని హామి ఇచ్చినట్లు ఉమ్మిడి జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు రాజు బాబు, యజ్జల రమణ, మేరుగు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి




దేవరాపల్లి : ప్రభుత్వ రంగం పరిరక్షణ కొరకు, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడుకోవటం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజాసంఘాలు నాయుకులు పిలుపు నిచ్చారు. ఆదివారం దేవరాపల్లి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి ,వెంకన్న సి ఐ టి యు డివిజన్ కార్యదర్శి ,జి చింతాలు, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్. రాజు మాట్లాడుతూ దేశంలో ఆర్థికసంక్షోభం ప్రబావం వలన ఉద్యోగ ఉపాధి నిరుద్యోగం, ధరలు పెరుగుదల తో పాటు స్కీమ్ వర్కు ఆదాయం పడి పోవడం తో పాటు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్ చేయాలని ,స్కీమ్ వర్కు ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం సామాజిక బాధ్యత కల్పించాలని అధిక ధరలు అరికట్టాలని ,చౌక దుకానాలు ద్వారా సరఫరా చేయాలని ప్రభుత్వ సంస్థలు పబ్లిక్ హెక్టార్లలో ప్రేవేటు పెట్టుబడులు అనుమతించా రాదని ,అటవిహక్కులు చట్టప్రకారం ప్రతి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ,గ్రామీణ ఉపాధి హమీ చట్టం లో 200 రోజులు పనులు కల్పించాలని తదితర డిమాండ్ లతో చేపట్టనున్న ఈ సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ,రోజు కు 600 వందలు కూలి ఇవ్వాలని ,సోమనాథ్ న్ కమిటీ సిఫార్సులు ప్రకారం రైతులకు మద్దతు ధర ఇవ్వాలని ,ఏజెన్సీ ని అనుకోని ఉన్న గిరిజన గ్రామాలు ను ఐదవషేడ్యూల్డ్ లో చేర్చాలని కౌలురైతు రైతు కు పెట్టుబడి సాయం ఇవ్వాలని , మహిళలు మైనర్ బాలికలపై అత్యాచారాలు అరికట్టాలని ,,,కోఅప్రేటివ్ సొసైటిలో పాలడైరి ని కొనసాగించాలని 1965 చట్టం లో కొనసాగించాలని 1995 కంపెనీ చట్టంను రద్దు చేయాలని ,,పాలరైతులు కు మద్దతు ధర ఇవ్వాలని ,ాజ,ూ ,లకు ప్రేవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ,పౌరసత్వం చట్టసవరణ బిల్లును వ్యతిరేఖించాలని ,,,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలిపోస్టులు భర్తీ చేయాలని ప్రజాపంపిణీ వ్యవస్థ ను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని చేయాలని ,,1/70 ,చట్టం ను పటిష్టంగా అమలు చేయాలని ,,ఫీజు రీయింబర్స్ మెంటు 3000 ,వేలు కోట్లు వెంటనే విడుదల చేయాలని తరుడు పార్టీ ఇన్స్ రెన్సు ప్రీమియం తగ్గించాలని గుర్తింపు కార్డులు ,పనిబద్రత ,సమగ్ర చట్టం చేయాలని భవన నిర్మాణం కార్మికులు కు సంక్షేమ చట్టం మరింత మేరుగా అమలు చేయాలని ,,రాజ్యాంగాన్ని కాపాడు కోవటం కోసం తదితర ,, డిమాండ్లుతో , జనవరి 8 2020 ,న దేశవ్యాప్తంగా అన్ని ప్రజాసంఘాలు పిలుపు మేరకు గ్రామీణ బంద్ నిర్వహించటం జరుగుతుందన్నారు.

# సూయాజ్‌ఫామ్‌ను తనిఖీ చేసిన జివియంసి కమిషనర్



విశాఖపట్నం : పారిశుధ్య కార్మికులకు కల్పించవలసిన పనిముట్లను, పరికరాలను పూర్తి స్థాయిలో అందించే ఏర్పాట్లు చేయాలని, తద్వారా వారు రోజు నిర్వహిస్తున్న పనులు మరింత మెరుగుపరుచుటకు దోహదపడతాయని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు. సోమవారం జోన్-3 పరిధిలోగల మున్సిపల్ సూయాజ్‌ఫామ్ ను ఆకస్మిక తనిఖీ కమిషనర్ నిర్వహించారు. ఈ తనిఖీలో సూయాజ్‌ఫామ్ నందు పారిశుధ్య కార్మికులకు కల్పించవలసిన పనిముట్లు, ఆరోగ్యభద్రతకు సంబంధించిన పరికరాలు స్టోర్ రూమును తనిఖీ చేశారు. స్టోర్ రూము బాధ్యతలు స్వీరిస్తున్న శానిటరీ సూపర్‌వైజర్ డేవిడ్‌ను స్టోర్‌రూములలోగల పరికరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత రికార్డులు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వాటిని ఎందు నిమిత్తం, ఎంత మొత్తం కొనుగోలు చేశారో నివేదిక ద్వారా సమర్పించాలని ప్రధాన వైద్యాధికారిని కోరారు. స్టోర్‌రూముకు 24 గంటల పర్యవేక్షణలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు వాడుతున్న పరికరాలు పాడయినట్లయితే వెంటనే వాటిస్దానంలో కొత్త పరికరాలను అన్ని జోన్లకు అందించవలసినదిగా కమిషనర్ తెలిపారు. అనంతరం క్లోజెడ్ కాంపేక్టర్ గార్బేజ్ ట్రాన్సుపోర్ట్ వెహికల్స్ పనితీరును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్. ఎల్.జి శాస్త్రి, శానిటరీ సూపర్‌వైజర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెబ్‌సైట్‌లో ఏపి ఆర్‌సెట్ పరీక్ష ఫలితాలు

### కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాసరావు

ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపిఆర్‌సెట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసి సంబంధిత వెబ్‌సైట్‌లో ఉంచినట్లు కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. మౌఖిక పరీక్షల తేదీలను త్వరలో ఉన్నత విద్యామండలి వెల్లడిస్తుందన్నారు. పరీక్షలో అర్హత సాధించిన వారు వెబ్‌సైట్ నుంచి పూర్తి వివరాలు పొందాలని సూచించారు.

# సత్యదేవుడ్ని దర్శించిన ప్రముఖులు

### - స్వామివార్ని దర్శించిన పుల్లెల.గోపీచంద్
### - అరకు ఎంపి జి.మాధవి



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఆదివారం పలువురు ప్రముఖులు శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్,అరకు పార్లమెంటు సభ్యురాలు జి.మాధవి కుటుంబ సభ్యులతో శ్రీ స్వామివార్ని దర్శించారు.వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.



# దళితుల, పేదల భూముల లాక్కొంటే ఊరుకోరు

భీమునిపట్నం: లేండ్ పూలింగ్ పేరుతో 60ఏళ్లుగా సాగు చేసుకొని జీవిస్తున్న దళితులు, రైతుల భూములు లాక్కునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంటే వారు ఊరుకోరని సిపిఎం మండల కార్యదర్శి రవ్వనర్సింగరావు తెలిపారు.స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పేదలు సాగుచేస్తున్న భూములపై ప్రభుత్వం సర్వే ఆపాలని ,ఇన్నేళ్ల సాగులో ఉన్న రైతులకు ప్రభుత్వం జిరాయితీ భూమిగా పట్టాలు ఇవ్వాలని అన్నారు. రైతుల కుటుంబాలలో ఉన్న వారందరికీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వగలదా అని ప్రశ్నించారు.వ్యవసాయ రంగం ఎంత బాగా అభివృద్ధి చెందితే, పారిశ్రామిక రంగం అంత బాగా అభివృద్ధి చెందు తుందనీ, దీనివలన ఉపాధి రాష్ట్రంలో అందరికి కల్పించ బడుతుందని అన్నారు. అందువలన వారి భూములు లాక్కొంటే రైతాంగం తిరగబడతారని హెచ్చరించారు.

# డైల్ యువర్ కలెక్టర్‌కు 9 ఫోన్ కాల్స్



విశాఖపట్నం : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 9 గురు ఫోన్ చేసి తమ సమస్యలను నివేదించు కున్నారు. జాయింట్ కలెక్టర్ ఎమ్. వేణుగోపాలరావు ఫోన్ కాల్స్ కు సమాధానాలిచ్చారు.కసింకోట మండలం నర్సింగబిల్లి గ్రామం నుండి ఎన్.ఎస్.ఎన్. సూర్య ప్రభాకర్ రావు ఫోన్ చేస్తూ తనకు రైతు భరోసా మంజూరు అయినప్పటికీ పూర్తి మొత్తం తన ఖాతాలో జమ చేయ లేదని ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం నుండి సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ తమకు చెందిన భూమిని 22ఎ లో పెట్టారని దాని మూలంగా భూమి రిజిస్ట్రేషన్ కావట్లేదని సదరు భూమిని వెంటనే 22ఖ నుండి తొలగించాలని విన్నవించుకున్నారు. విశాఖపట్నం నుండి నరసింహ స్వామి ఫోన్ చేస్తూ రాంబిల్లి మండలం మర్రిపాలెం గ్రామంలో తమకు చెందిన మూడు ఎకరాల భూమి ఉన్నదని, దానికి సంబంధించి పూర్వకాలం నుండి రికార్డు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. ఆ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం ఇప్పించవలసిందిగా కోరారు. చింతపల్లి మండలం అన్నవరం గ్రామం నుండి బాలరాజు ఫోన్ చేస్తూ ఎస్సీ కార్పొరేషన్ లోన్ కు దరఖాస్తు చేసుకుని చాలా కాలం అయింది అని ఇంతవరకు మంజూరు కాలేదని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి సి రంగయ్య కూడా పాల్గొని ఫోన్ కాల్స్ కు సమాధానాలిచ్చారు.

## నూతన సంవత్సర వేడుకల్లో వికృత చేష్టలకు పాల్పడితే చర్యలు

నాతవరం : నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ డిసెంబరు 31వ తేదీ రాత్రి పూట వికృత చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నాతవరం ఎస్సై జె.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో అతిగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

# భీమిలి టీడీపీ పార్టీ ఇన్‌ఛార్జి సబ్బంహరి ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ సబ్బం హరి ఆద్వర్యంలో భీమిలి, తగరపు వలస డివిజన్లు మరియు భీమిలి రూరల్ పార్టీ నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ సబ్బం హరి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా ఉందని, ప్రభుత్వం మీద వ్యతిరేకతను ప్రజలకు తెలియకుండా ఉండాలనే మైండ్ గేమ్ తో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులను వైసీపీ వారు బ్లేక్ మెయిల్ చేసి వారి పార్టీలో చేర్పించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల అండ ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని, ఒకరు పోతే పదిమంది నాయకులను తయారు చేసుకొనే సత్తా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని సబ్బం హరి అన్నారు. నాయకులు ఇతర పార్టీ వారికి లోబడి వెళితే వెళ్లొచ్చు గాని కరుడుకట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మాత్రం వారు కదిలించలేరని ఎద్దేవా చేసారు. ఎంతమంది వారి స్వలాభం కోసం పార్టీ మారినా నేను ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని,, నేను ఉన్నంతవరకు మీరు ఎవరికి భయపడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. టిడిపి లో ఉండి కీలకమైన పదవులను అనుభవించి, వారి స్వలాభం కోసం పార్టీ మారిన వారికోసం ఎక్కువగా మాట్లాడవద్దని,, త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ సత్తా ఏంటో తెలుస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన మూడు రాజధానుల ప్రకటన సరైనది కాదని, గత ప్రభుత్వాల సహకారంతో విశాఖ ఎప్పుడో అభివృద్ధి చెందిందని, ప్రత్యేకంగా ఏమి చేయవలసిన అవసరం లేదని అన్నారు.


ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు, భీమిలి రూరల్ మండల అధ్యక్షుడు డి.ఏ.ఎన్. రాజు, తగరపు వలస డివిజన్ జనరల్ సెక్రెటరీ దేవుడు, మాజీ కౌన్సిలర్ చిలకా నర్సింగరావు, ఎస్.సి.సెల్ అధ్యక్షులు రవ్వ వెంకటరావు, ఎం. సత్య వర ప్రసాద్, కాసరపు నాగరాజు, ఎం.సంజీవ కుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, గిడుతూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో జోన్-1 కు 13 వినతులు



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ జివిఎంసి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా 13 వినతులు అందాయని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు వాటిలో ఇంజనీరింగ్ కు ఆరు, టౌన్ ప్లానింగ్ కు రొండు, ఎఎమ్ హెచ్ ఒ కు ఒకటి, వాటర్ సప్లై రొండు, హార్టీ కల్చర్ ఒకటి, యూసీడీ విభాగానికి ఒకటి చొప్పున వచ్చాయన్నారు, సంబందిత విభాగాల అధికారులకు పంపించి చర్యలు తీసుకోనున్నట్లు జోనల్ కమీషనర్ తెలిపారు, ఈకార్యక్రమంలో ఎసిపి హరిదాసు, ఇఇ నరసింహరావు, ఎఇ భరణి కుమార్, వాటర్, ఎలక్ట్రికల్ విభాగాల ఎఇలు, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



ఆర్డీవోకు లక్ష్మిశివజ్యోతికి వినతిపత్రం అందజేస్తున్న మీ సేవ ఆపరేటర్లు

నర్సీపట్నం : మీ సేవ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నర్సీపట్నం డివిజన్ మీ సేవ నిర్వాహకులు సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీవో లక్ష్మిశివజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీ సేవ నిర్వాహకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నిరుద్యోగ యువత స్వయం ఉపాధిగా మీ సేవ సర్వీసులను చేస్తున్నా మన్నారు. ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తు న్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 11వేల మంది పని చేస్తున్నారని, అయితే రాష్ట్ర ప్రభు త్వం ప్రజలకు మరింత సేవలు అందించడానికి ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయం ప్రాజెక్టు తీసుకువచ్చిందని, ఈ సచివాలయంలోకి మీ సేవ సర్వీసులు బదలాయించడం జరిగిందని, దీంతో మీ సేవ కేంద్రాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

మీ సేవ నిర్వాహకులను కూడా గ్రామ, వార్డు సచివాలయంలో స్థానం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో కూడా మీ సేవ నిర్వాహకులకు అన్యాయం జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

కావున మీ సేవ కేంద్రాలను నిర్వహిస్తున్న ఆపరేటర్ల అనుభవాన్ని, నైపుణ్యాన్ని పరిగణలోకి తీసుకొని గ్రామ సచివాలయాల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు అప్పలనాయుడు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల భారత బాక్సింగ్‌లో

# గీతం విద్యార్థినికి రజితం




సాగర్‌నగర్ : ఆంధ్ర విశ్వ విద్యాలయం వేధికగా ఆదివారం ముగిసిన అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయ కిక్ బాక్సింగ్ (మహిళల) పోటీలలో గీతం విశ్వవిద్యాలయం విద్యార్థిని ఎమ్.స్వాతి రజితం సాధించినట్లు గీతం స్పోర్ట్సుబోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అభ్యసిస్తున్న ఎమ్.స్వాతి క్రీడా ప్రతిభను వైస్ ఛాన్సలర్ కె.శివరామ కృష్ణ రిజిస్ట్రార్ కె.వి.జి.డి.బాలాజీ అభినందించారు.

# సిఎం సహాయనిధి నుండి ఎల్‌ఓసీ లు అందజేసిన కె.కె.రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 11వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న లికె.వి.ప్రభావతి కు 3,00,000/- మరియు 35వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న లివి. పుష్ప 50,000/- కులి సి.యం. సహాయనిదినుండి ఎల్.ఓ.సి.లు అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు ఈ కార్య క్రమంలో బానాల శ్రీను,సేనాపతి అప్పారావు, విశ్వనాదరాజు,ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో. జిల్లా రాజ మహేంద్రవరం గ్రామానికి చెందిన మన్యం ం ా వ ం ల క్ష్మి రూ.1,00,000/- విరాళమును దేవస్థానం ఈవో వి.త్రినాధ రావుకు అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జులై 1వ తేదీన మన్యం.వెంకట నరసింహారావు పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## 2020 నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా

# జివియంసి కమిషనర్ డా.జి.సృజన ప్రగతి నివేదిక



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ 2019 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2020కు ఆహ్వానం పలుకుతున్న సందర్భంగా మీ అందరికి హృదయపూర్వక ముందస్తు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకొంటున్నాను. 2019 వ సంవత్సరంలో జిల్లా కలెక్టర్, జివియంసి స్పెషల్ ఆఫీసర్ వి.వినయ్‌చంద్, అందరు ప్రజాప్రతినిధులు, జి.వి.యం.సి అధికారులు, సిబ్బంది పత్రికా ప్రతినిధులు, విశాఖవాసులు, జి.వి.యం.సి అభివృద్ధిలో భాగస్వాములైనందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరున అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 2019 సాధించిన ప్రగతి, లక్ష్యాలు మననం చేసుకుంటూ, లోపాలను సవరించుకొని 2020లో మరింత నూతన ఉత్సాహంతో విశాఖనగర సమగ్ర ప్రగతికి నిర్దేశించుకొని లక్ష్య సాధనకు సమిష్టిగా కృషిచేస్తామని హామినిస్తున్నాను. జి.వి.యం.సి ప్రగతిలో రూ.144 కోట్ల వ్యయంతో 910 పనులను చేపడతుండగా అందులో 112 పనులు జరుగుచున్నవి. 369 పనులు ప్రారంభము కావలసియున్నది. 409 పనులు టెండరు పక్రియలో ఉన్నవి, 20 పనులు పూర్తి చేయడమైనది. నగరంలోని రూ.6 కోట్ల వ్యయంతో 90,000 చదరపు మీటర్ల విస్తీర్ణములో గల రహదారి గుంతలను మరమ్మత్తు పనులు జరుగుచున్నవి. రూ.631 లక్షల వ్యయంతో 572 వార్డు సచివాలయములకు మరమ్మత్తులు, 12 కోట్ల వ్యయంతో ఫర్నీచరు ఏర్పాటు చేయుట జరిగినది.

**స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులు** : రూ.30 కోట్ల తో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగింది. ముడసర్లోవ ఒక మెగా వాట్ సామర్ధ్యము గల సొలార్ ప్లాంటు రూ.6.16 కోట్లు, కృష్ణాపురం వద్ద 1.5మెగా వాట్ సామర్ధ్యము గల సొలార్ ప్లాంటు రూ.8.7 కోట్లు, జివియంసి 77 పాఠశాలలకు రూ.9.06కోట్లు, అనకాపల్లి, భీమిలి జివియంసి 42 మునిసిపల్ పాఠశాలల్లో డిజిటల్ తరగతులకు రూ.5.12 కోట్లు , కెడిపిఎమ్ స్కూలు, రాక్‌డేల్ లే అవుట్ , పెదవాల్తేరు వార్డు కార్యాలయం సమీపంలో పార్కులు రూ.1.00 కోట్లు, జివిఎస్‌సిసిఎల్ గ్రాంటు క్రింద రూ.52 కోట్లతో మున్సిపల్ పాఠశాలలను స్మార్ట్ క్యాంపస్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేయడం జరిగింది. రూ.602 కోట్లతో 5 ప్రాజెక్టులు ప్రారంభించబడి పురోగతిలో ఉన్నవి. రూ.218 కోట్లతొ 4 ప్రాజెక్టులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

**స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా** : జీవీఎంసీ పరిధిలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. చెత్త రహిత నగరంగా, బహిరంగ మలవిసర్జన రహిత నగరంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్టిఫికేట్‌ను అందజేసింది. 2019 సంవత్సరంలో 23వ ర్యాంక్ సాధించడం జరిగింది. దేశంలో ఇప్పుడు జరగనున్న 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలకు అనుగుణంగా జివియంసి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉత్తమ ర్యాంక్ సాధనకు ప్రజల సహకారంతో కార్యాచరణ అమలు చేయుట జరుగుచున్నది.

**ప్రజారోగ్యం** : నగరంలోని ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ డస్ట్‌బిన్ రహిత వార్డు పద్ధతికి శ్రీకారం చుట్టి, ప్రస్తుతం ఆరు వార్డులలో ప్రవేశపెట్టడమైనది. మిగిలిన 66 వార్డులలో త్వరలో దశలవారీగా ప్రవేశపెట్టడం జరుగుతుంది. చెత్తను తరలించే వాహనలు వాటర్ ట్యాంకర్లకు వెహికల్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడమైనది. చెత్తను బహిరంగంగా తరలించకుండా మోడరన్ కాంపేక్టరు కంటైనర్ ద్వారా చెత్తను శాస్త్రీయ పద్ధతిలో డంపింగ్‌యార్డుకు తరలించడం జరుగుతుంది. గత ఏడాది కంటే ఈ ఏడాది సీజనల్ వ్యాధులు తీవ్రత తగ్గు ముఖం పట్టింది నగరంలో గత ఏడాది 416 మలేరియా కేసులు నమోదు కాగా ఈ సంవత్సరము 89 కేసులు , డెంగూ 1464 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 818 కేసులు , చికెన్‌గున్యా 45 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 27 కేసులు నమోదైనవి.

**టౌన్‌ప్లానింగ్** :- పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా ఈ సంవత్సరమునకు గాను 87.88 కోట్ల ఆదాయం లభించింది. 2019 సంవత్సరములో 3,906 గృహ, వాణిజ్య నిర్మాణములకు అనుమతులు ఇవ్వడం జరిగింది. బిపిఎస్ క్రింద ఆగష్టు 2019 వరకు 6,167 దరఖాస్తు లలో 1,279 మంజూరు చేయడం జరిగింది ఇంకా 4948 దరఖాస్తులు మిగిలి ఉండగా ఇప్పటి వరకు రూ.24.40 కోట్లు ఆదాయం చేకూరింది. మాస్టర్ ప్లానుకు అనుగుణంగా 25 రోడ్లను 44.89 కి.మీటర్ల మేర అభివృద్ధి చేయటం జరుగుతుంది

**రెవిన్యూ**:- జివియంసికి 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.302 కోట్లు ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను క్రింద వసూలు చేయుట జరిగినది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరమ 2019-20 క్రింద డిశంబరు నెల వరకు రూ.196 వసూలు అయినది. యుసిడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు, పథకాలు, ప్రోత్సాహకాలు, నిరుద్యోగులకు ఉద్యోగ నియమకాలు అందించడంలో భాగంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం వాటిలో. . .

**వార్డు వాలంటీర్లు** : జవియంసి యుసిడి విభాగం ద్వారా 2019-20 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు 10794 మంది వార్డు వాలంటీర్లు నియామకం చేయడమైనది అందులో ప్రతి ఒక్కరికి 50-100 ఇళ్ళులకు ఒకరిని నియమించడం జరిగింది.

**వార్డు సచివాలయాలు** :- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జివియంసి లో వార్డు సచివాలయాలు ఆరు విభాగాలలో టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, అడ్మినిస్ట్రేషన్ మరియు నగర సమాజాభివృద్ధి విధులు నిర్వర్తించుటకు గాను 2,832 మంది వార్డు సెక్రటరీలను నియమించడం జరిగినది. జివియంసి పరిధిలో 571సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగినది.

**పేదలందరికి ఇళ్ళు** :- పేదలందరికి ఇళ్ళు పథకం క్రింద ఇంటింట జరిపిన సర్వేలో 1,82,520 మంది లబ్దిదారులుగా గుర్తించడం జరిగినది. 50,217 మందిని పున:ధృవీకరణ కోసం జాబితా సిద్ధం చేయడం జరిగినది.

**వై.యస్.ఆర్ రుణ మాఫీ** :- ఏప్రిల్ 2019 వరకు 22,200 స్వయం సహాయ సంఘాలకు 579 కోట్లు రుణమాఫీ క్రింద లబ్దిపొందారు. మొదటి విడతగా 144 కోట్ల రూపాయలు 22,200 స్వయం సహాయక సంఘాలు లబ్దిపొందుటకు అర్హులైనారు.

**బ్యాంకు అనుసంధానం** : ఈ సంవత్సరము 9,900 పొదుపు సంఘాలకు గాను 245 కోట్లు రూపాయలు బ్యాంకు రుణం పొందుటకు అర్హులుగా గుర్తించడమైనది. కొత్తగా 1500 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరిగినది.

**వై.యస్.ఆర్. పెన్షన్ కానుక.**: కొత్తగా 21 వేల మంది పెన్షన్ పొందుటకు అర్హులైనారు. జివియంసి పరిధిలో 1,02,385 మందికి పెన్షన్‌లు 26 కోట్ల రూపాయలు పంపిణీ చేయుట జరుగుచున్నది. దీనిలో భాగంగా వృద్ధాప్య పెన్షన్ 2,000 నుండి 2,250 వరకు, వితంతు పెన్షన్ 2,000 నుండి 2,250 వరకు, వికలాంగుల పెన్షన్ 1,500 నుండి 3,000 వరకు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 3,000 నుండి 10,000 వరకు ప్రతి నెల ఇవ్వడం జరుగుతుంది.

**నవశకం**:- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవశకం సర్వే కొరకు వార్డు వాలంటీర్లకు శిక్షణనిచ్చి ఇంటింటికి సర్వే చేయడం ద్వారా వివిధ సంక్షేమ పథకాలకు లబ్దిదారులను ఎంపిక పక్రియ జరుగుతుంది. వడ్డీ లబ్ది : ఏప్రిల్ నుండి నవంబరు 2019 వరకు జివియంసి పరిధిలో 22,200 సంఘాలకు గాను అదనంగా 52 కోట్లు రూపాయలు మహిళా పొదుపు సంఘాలు వడ్డీ లబ్ది పొందడం జరిగినది. విద్యాశాఖ : స్మార్ట్‌సిటీ అభివృద్ధి నిర్వహణ నగరంలోని పలు పాఠశాలలను సిటీస్ ఛాలెంజ్‌లో భాగంగా ఇప్పటికే పలు పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు అమ్మఒడి అందేలా చర్యలు చేపడుతున్నాం. నాడు-నేడు పథకం గ్రేటర్ పరిధిలోని పాఠశాలలోను మరింత అభివృద్ధి చేపడుతున్నాం. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, స్మార్ట్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నాం. పాఠశాలలో జ్ఞానధార, నో బ్యాగ్ డే, ఆనంద వేదిక తదితర కార్యక్రమాలను చేపడుతున్నాం. పార్కుల అభివృద్ధి : జి.వి.యం.సి పరిధిలో పలు పార్కుల అభివృద్ధికి రూ.22 కోట్ల వ్యయంతో 48 పనులను చేపట్టి నగరాన్ని సుందరీకరించడమైనది. జూన్ 5 నుండి 30 డిశంబరు వరకు 31005 మొక్కలను నాటే కార్యక్రమం జరిగింది. 8 జోన్‌లలో మియావకి ప్లామటేషన్ నకు ప్రతిపాదనలు చేయడమైనది. జోన్-1 లో 2000 మియావకి ప్లాంటేషన్ చేయడమైనది. నివాసిత సంక్షేమ సమఘాల సౌజన్యంతో 22 పార్కులను అభివృద్ధి చేయడమైనది. పలుసంస్థలు సిఎస్ఆర్ సౌజన్యంతో 20 వేల మొక్కలు నాటుటకు ప్రతిపాదనలు చేయడమైనది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను సిటీ ఆపరేషన్ సెంటర్ అనుసంధానించి త్వరితగతిన పరిష్కరించబడుతున్నవి.విశాఖ నగర అభివృద్ధికి తోడ్పాటును అందించే దిశగా చేస్తున్న కృషికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, జర్నలిస్టులు, ఫోటోగ్రాపర్ల కు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ తరపున ప్రత్యేక దన్యావాదాలు తెలియజేస్తున్నాను.

# వసతి గృహాన్ని సందర్శించిన ఆర్డీవో



నర్సీపట్నం: నర్సీపట్నం శివపురంలో గల గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహం ఎస్‌టి-3ను సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మిశివజ్యోతి సందర్శించారు. వసతి గృహ బాలికలు సోమవారం ఉదయం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవోను కలిసి హాస్టల్ మెట్రిన్ భర్త తమ హాస్టల్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఉంటూ తమపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరగా దానికి స్పందిస్తూ సోమవారం మధ్యాహ్నం వసతి గృహాన్ని సందర్శించి బాలికలతో మాట్లాడి విషయాలను తెలుసుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఎస్-1, ఎస్-2 వసతి గృహాలను కూడా ఆమె సందర్శించారు. వసతి గృహంలో వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

నర్సీపట్నం: స్పందనలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా గ్రామాలలో స్వయంగా పర్యటించి తగు చర్యలు చేపట్టనున్నట్లు నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మిశివజ్యోతి తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా సోమవారం 26 అర్జీలు వచ్చాయి. స్పందనలో అధిక సంఖ్యలో భూ సంబంధిత సమస్యలపై ప్రజలు వారి వినతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తాను నర్సీపట్నంలో జాయిన్ అయిన తర్వాత మొదటి సారి స్పందనలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యలపై సంబంధిత మండల అధికారులకు నిర్ణీత గడువులోగా అర్జీలను పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలకు ఆదేశించడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో భూసంబంధిత సమస్యలు వస్తున్నాయి కాబట్టి స్వయంగా మండలాలలో పర్యటించి సమస్యలను గూర్చి తెలుసుకొని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. నాతవరం మండలం వైబి పట్నం చెందిన ముత్తాల నాగమణి సర్వేనెంబర్ 473 /5లో రెండెకరాల భూమిలో సాగు చేసుకుంటున్నానని, దానికి పాస్ పుస్తకం కూడా ఉందని, అయినప్పటికీ కొంతమంది తనపై దౌర్జన్యం చేసే ఆక్రమించుకుంటన్నారని తగు న్యాయం చేయాల్సిందిగా కోరారు. మాకవరపాలెం రాచపల్లి గ్రామస్తులు దరఖాస్తులలో సర్వే నెంబర్ 16.55లో సుమారు 50 ఎకరాల బంజరు భూమిని అన్యాక్రాంతంగా ఒక వ్యక్తి ఆక్రమించుకు న్నారని, ఆ భూమిని భూమిలేని నిరుపేదలకు డీ ఫారం పట్టాలు ఇచ్చి సాయం చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు కోరారు. నాతవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన కలిశెట్టి వీరా పాత్రుడు 214లో 38 సెంట్లు 238 లో 36 సెంట్లకు ఆన్‌లైన్‌లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. నర్సీపట్నం గబ్బాడ నివాసులు సర్వే నెంబర్ 71-4, 71-6లో ప్రభుత్వం ఇచ్చిన డి పట్టా భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతున్నదని, సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. కోటవురట్ల మండలం బోడ పాలెం గ్రామానికి చెందిన అనిశెట్టి లక్ష్మి సర్వే నెంబర్ 298 లో 1.20 సెంట్ల భూమిని డిస్ప్యూట్ రిజిస్టర్‌లో నమోదు చేశారని దాని నుండి తొలగించి తన భూమిని అప్పగించాల్సిందిగా కోరారు. రావికమతం మండలం అజయ్‌పురం వాసులు మారుమూల గ్రామానికి చెందిన గిరిజనులమని 25 సంవత్సరాల నుండి అక్కడే నివాసం ఉంటున్నామని, తమ గ్రామానికి దగ్గరలోనే మైనింగ్ బ్లాస్టింగ్‌లు జరుగుతున్నాయని తమ ఇళ్ల కు బీటలువారి భయంతో ఉంటున్నామని తగు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మత్స్య రాస మణికుమారి ఆర్‌డిఓను కలిసి శివపురం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ బాలికల నుండి వచ్చిన ఫిర్యాదుపై మాట్లాడి తగు చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# స్పందన అర్జీలు సత్వర పరిష్కారం

## నర్సీపట్నం ఆర్డీవో శివజ్యోతి



# వన్య ప్రాణ సంరక్షణపై అవగాహన





నర్సీపట్నం: సోమవారం నర్సీపట్నం రేంజ్ కార్యాలయ ఆవరణలో వన్య ప్రాణ సంరక్షణ అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణ అనే అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్య ప్రాణుల సంరక్షణలో భాగంగా వన్య ప్రాణులు, సర్పాల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని సంరక్షించే పద్ధతులను డిఎఫ్ఒ సి.వేణుగోపాలరావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ కాపాడటం కోసం ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా విష సర్పాల నుంచి ప్రమాదాల నివారణ, వాటి మనుగడ కాపాడటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన పెంపొందింపజేశారు. అనంతరం అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా నర్సీపట్నం అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారించడం తదితర విషయాలు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈస్టర్న్ షుట్స్ వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో అటవీ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈస్టర్న్ షుట్స్ వైల్డ్ లైఫ్ సొసైటీ విశాఖపట్నంకు చెందిన టిఎస్-ఎస్.జగన్నాధరావు, ఫైర్ ఆఫీసర్‌తో పాటు నర్సీపట్నం అటవీశాఖ డివిజన్ పరిధిలోని ఏడు రేంజ్‌లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీ 10వ వార్డులో పెదబడ్డేపల్లి థెరిస్సా కాలనీకి చెందిన ద్వారపూడి కాత్యాయణి అనే మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె డ్వాక్రా సంఘం సభ్యులుగా పని చేస్తున్నారు. అయితే డ్వాక్రా సొమ్ము వాడేయడంతో ఎలా ఇవ్వాలో తెలియని పరిస్థితి ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చునని పలువురు అంటున్నారు. సంఘటనా స్థలాన్ని టౌన్ ఎస్సై సూర్యప్రకాశ్ పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# అనాథ బాలలకు ప్రేమ పంచడమే లక్ష్యం

## లవ్ బాక్స్ .ఆర్గ్ సంస్థ ద్వారా అంకిత్ సేవలు

కాకినాడ: అనాథ బాలలకు ప్రేమ పంచడమే ప్రధాన లక్ష్యమని లవ్ బాక్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు స్టీఫెన్ అంకిత్ అన్నారు.కాకినాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో గల బాల బాలికలకు లవ్ బాక్స్‌లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన ముచ్చటించారు.

అంతే కాక జిల్లా వ్యాప్తంగా అనాథ పిల్లలు, కుష్టు వ్యాధి గ్రస్థుల పిల్లలు,హెచ్ఐవి బాధిత పిల్లలకు వారి వారి జీవితాలపై ఆశలు కలిగిస్తూ లవ్ బాక్స్‌లను ఆయన పంపిణి చేసారు. అమెరికలో ఆధ్యాత్మిక విద్యనభ్యసిస్తూ హోలీ బైబిల్ (పరిశుద్ధ గ్రంధం)లోని సూచనలను ప్రేమ పూర్వకంగా అమలు చేస్తూ నిజ జీవితంలో బాలలకు ప్రేమ పంచాలన్న తపనతో తన విద్యను అంకిత్ సార్ధకం చేసుకొంటున్నాడు.గత ఏడాది స్థాపించిన లవ్ బాక్స్‌ల పంపిణీ కార్యక్రమం ఈ ఏడాది మరితం మందిని చేరింది.సుమారు 2వేలకు పైగా బాక్స్‌లను చిన్నారులకు పంచే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు.

ఈ బాక్స్‌లలో చిన్నారులు ఆడుకొనేందుకు ఆట బొమ్మలు, పెన్నులు, వాచ్చీలు,కాస్మోటిక్ తదితర వకాల వస్తువులు ఉంచినట్లు తెలిపారు.లవ్ బాక్స్.ఆర్గ్ ,జ్యోతీస్ హోప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తన సేవా కార్యక్రమాలను అంకిత్ కొనసాగిస్తున్నారు.ఈసందర్భంగా అంకిత్ సేవలను పలువురు ప్రశంసించారు.కాకినాడ విముక్తి కాలనీలో జరిగిన లవ్ బాక్స్‌ల పంపిణీ కార్యక్రమంలో రెడ్డి శాంతి జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డెన్టోకేర్ ఆసుపత్రి ప్రారంభం

కాకినాడ: అధునాతన దంత వైద్య చికిత్సా కేంద్రం డెన్టోకేర్ ఆసుపత్రి కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెంలో ఆదివారం ప్రారంభమయ్యింది. కాకినాడ రూరల్ శాసన సభ్యులు రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రారంభించారు ఈసందర్భంగా మంత్రి కన్నబాబు మాట్లాడుతూ కాకినాడ గ్రామీణంలో నూతన దంత వైద్యశాల ప్రారంభించడం సంతోషదాయక మన్నారు. దంత ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అత్యాధునిక పరికరాలతో డెన్టోకేర్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ఈ ఆసుపత్రి ద్వారా మెరుగైన దంత వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణ చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అత్యాధునిక దంత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని కోరారు.డెన్టోకేర్ ఆసుపత్రి అధినేత డా. వి.వెంకటేశ్ నాయుడు మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా దంత చికిత్సలతో పాటు కృత్రిమ అవయవాల మార్పిడి ఇంప్లాంట్ ట్రీట్ మెంట్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యాధునిక వైద్య పరికరాలతో రోగికి నొప్పి తెలియకుండా చికిత్స అందించడం జరుగుతందన్నారు. త్వరలో జర్నలిస్టు హెల్త్ కార్డు,ఆరోగ్యశ్రీ చికిత్సలు కూడా ప్రారంభించడం జరుగుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గీసాల శ్రీనివాసరావు,కర్రి ముత్యాల రావు,గీసాల శ్రీను, కోరాడ దుర్గా ప్రసాద్, జిఎస్ రావు(నాయుడు), రూరల్ సిఐ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రోగ్రామ్ నందు పాల్గొన్న ఎమ్మెల్యే పర్వత



అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండలంలో మోడల్ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల స్ఫూర్తి ప్రోగ్రామ్ నందు ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.

పూర్ణచంద్ర ప్రసాద్ మరియు రవి మాష్టారు పాల్గొని విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు.రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఇ.వో. రమణ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన రెజ్లింగ్ కార్పోరేషన్ చైర్మెన్ జి.ఆర్.శాస్త్రి

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని రెజ్లింగ్ కార్పోరేషన్ చైర్మెన్ జి.ఆర్.శాస్త్రి శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.



# పి ఎం ఎస్వైఎం, ఎన్పిఎస్ లో 2 లక్షల మందిని చేర్చాలి

శ్రీకాకుళం: పి ఎం ఎస్వైఎం, ఎన్పిఎస్ లో అసంఘటిత రంగంలోని కార్మికులు అందరిని చేర్చాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ (ఎస్వైఎం), ప్రధానమంత్రి లఘువ్యాపారి మాన్ ధన్ (ఎన్పిఎస్) కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పిఎం ఎస్వైఎం, ఎన్పిఎస్ లో కనీసం 2 లక్షల మందిని చేర్చడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ వేతనదారులు, దుకాణాలలో పనిచేస్తున్న కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారాలు చేస్తున్నవారు తదితర అసంఘటిత కార్మికులను ఇందులో చేర్చాలని తద్వారా వారికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అసంఘటిత కార్మికులను అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనవరి 3వ తేదీన సంబంధిత రంగాల వారితో అవగాహన సమావేశాన్ని మధ్యాహ్నం 3 గంటలకు బాపూజీ కళామందిర్ లో జరపాలని ఆదేశించారు. పి ఎం ఎస్వైఎం, ఎన్పిఎస్ లో చేరిన ఒక వ్యక్తికి 60 సంవత్సరాల వయస్సు నిండిన తరువాత నెలకు రూ.3 వేల వరకు పింఛను లభిస్తుందని చెప్పారు. ఈ పింఛను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పి ఎం ఎస్వైఎంలో వీధి వ్యాపారాలు చేసేవారు, రిక్షా కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, చర్మకారులు, ఇండ్లలో పనిచేసేవారు అర్హులని చెప్పారు. 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి, నెలకు రూ.15 వేలు లోపు ఆదాయం కలిగిన వారు అర్హులని అన్నారు. ఎన్పిఎస్ కు స్వయం ఉపాధిదారులు, దుకాణ యజమానులు, రిటైల్ వ్యాపారులు, రైస్ మిల్ యజమానులు, వర్క్ షాప్ యజమానులు, కమిషన్ ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, చిన్న హోటల్ యజమానులు, హోటల్స్, రెస్టారెంట్, ఇతర లఘువ్యాపారులు అర్హులని చెప్పారు. ఆదాయపు పన్ను చెల్లించనివారు, వార్షిక టర్నోవర్ రూ.1.50 కోట్ల లోపు వుండి, 18 నుండి 40 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నవారు , జాతీయ పింఛను పథకంలో నమోదు కానివారు ఈ పథకానికి అర్హులని వివరించారు.

ఈ పథకం ఎల్.ఐ. సి ద్వారా అమలు జరుగుతుందని చెప్పారు. లబ్ధిదారు మొదటి ప్రీమియంను నగదుగా చెల్లించాలని, తరువాత ప్రీమియంలు బ్యాంకు ఖాతా నుండి నేరుగా చెల్లింపు జరుగుతుందని చెప్పారు. లబ్దిదారుని వయస్సు అనుగుణంగా నెలవారీ ప్రీమియం రూ.55 నుండి రూ.200 వరకు చెల్లించాలని పేర్కొన్నారు. మీ సేవ కేంద్రం ద్వారా పథకంలో చేరవచ్చని అన్నారు. నమోదు చేసుకున్న లబ్ధిదారులు తమ ఆధార్, బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్, సెల్ ఫోన్ నంబరు వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. పింఛనుదారు మరణిస్తే జీవిత భాగస్వామికి పింఛను చెల్లించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ ఎస్డివి ప్రసాద రావు, సహాయ కమిషనర్ సి హెచ్.పురుషోత్తం, ఆహార భద్రతా శాఖ సహాయ కంట్రోలర్ కె. వి.రత్నం, తనిఖీ అధికారి కూర్మనాయకులు, తూనికలు కొలతలు శాఖ సహాయ కంట్రోలర్ ఎస్.విశ్వేశ్వర రావు, డీఆర్డీఏ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిని కదిలిస్తే రాష్ట్రం ఆర్థిక ఎమర్జెన్సీలోకి వెళ్తుంది

## - తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్

విశాఖపట్నం: రాష్ట్ర రాజధాని రగడతో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ట మంట గలుపుతున్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం ఉదయం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ రాజధానిని కదిలిస్తే రాష్ట్రం ఆర్థిక ఎమర్జెన్సీలోకి వెళ్తుందని అందుకే విశాఖ ఉత్సవ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడడానికి భయపడ్డారని రామ్ అన్నారు. సన్‌రైజ్ ఎ.పి. కాస్త ఇప్పుడు సన్‌సెట్ ఎపిగా మారిపోయింది.

జె.ఎన్.రావు, బిసిజి కమిటీ ఒక బూటకమని రామ్ దుయ్యబట్టారు. ఇప్పుడు ఉన్నత స్థాయి కమిటీని నియమించింది. మూడు వారాల నివేదిక ఇవ్వాలని కమిటీని నిర్దేశించింది. జె.ఎన్.రావు కమిటీ మరియు బూస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ ఇచ్చే నివేదికను పరిశీలించి సిఫార్సు చేయడానికే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారని రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మూడు రాజధానులపై ప్రకటన రాకముందే ఆరోపణలు సరి కాదని మంత్రి బొత్సా వ్యాఖ్యలపై రామ్ విరుచుకుపడ్డారు. ముందు ఆర్థిక పరిస్థితులు తెలుసుకోకుండా ప్రజలను రాష్ట్ర మంత్రులందరు (బొత్సా, అవంతి, కొడాలి నాని, ఎం.సుచిత్ర, బుగ్గన రాజేంద్రనాథ్, మేకపాటి గౌతమ్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్, పేర్ల నాని ఇతరులు) అప్రజాస్వామిక నిర్ణయాలతో రాష్ట్ర ప్రతిష్ఠను మంట గలుపుతున్నారు. సమస్య ఫుల్‌స్టాప్ పడేవరకు ప్రజలు ఆందోళన ఆపరని అలాగే తెలుగుశక్తి చూస్తూ ఊరుకోదని రామ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒకవేళ రైతులకు పరిహారం ఇవ్వవలసివస్తే 80 నుంచి 90 వేల కోట్లు మరియు కాంట్రాక్టర్లు హైకోర్టుకు వెళ్తే పరిహారం చెల్లిస్తారు కదా అని రామ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. నేడు కాంట్రాక్టర్లకు సుమారు లక్షన్నర కోట్లు చెల్లించాల్సి వస్తుందని రామ్ తెలిపారు.


విజయసాయిరెడ్డి అనుకోని పరిస్థితుల్లో రాజకీయ నాయకుడు అయ్యారు కాని ఆర్థిక నేరాలు మాత్రమే ఆయనకు తెలుసని రామ్ అన్నారు.

విశాఖ ఉత్సవ్ అట్టర్‌ఫ్లాప్, ప్రారంభోత్సవ సభలో కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడే ధైర్యం కూడా లేదని ఆయన రాయలసీమ సింహం మరియు ... నేను మాత్రం ఆంధ్ర సింహాన్నని ముఖ్యమంత్రికి రామ్ తెలియజేశారు.

## స్పందనతో సమస్యలకు తక్షణ పరిష్కారం

### -ఆర్ అండ్ బి మంత్రి ధర్మాన కృష్ణదాస్ -

శ్రీకాకుళం: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఫిర్యాదుల విభాగంలో స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్, జిల్లా కలెక్టర్ జె.నివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్జీదారులు తెచ్చిన పలు అర్జీలను మంత్రి, కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండలం మాల గోవిందపురం నుండి రౌలో కృష్ణచంద్ర అర్జీని మంత్రికి అందజేస్తూ తమ గ్రామం మండలపరిషత్ ప్రైమరీ స్కూలు నకు చెందిన సర్వే నెం. 80-3లోని 0.98 సెంట్ల స్థలం ఆక్రమించడమే కాకుండా కురా గౌడో పేరున వ్రాయించుకున్నారని, ఇదేకాకుండా ఇతర ప్రభుత్వ స్థలాలను కూడా ఆక్రమించుకున్నందున బాధ్యులపై చర్యలు తీసుకొని, స్థలాలు లేని నిరుపేదలకు పంపిణీచేయాలని కోరారు.


వైజాగ్ : జగదాంబ AC DTS
వైజాగ్ : శ్రీకన్య AC DTS
వైజాగ్ : కిన్నెర AC DTS
వైజాగ్ : వరుణ్ ఐనాక్స్
మద్దిలపాలెం : CMR ఐనాక్స్
వైజాగ్ : చిత్రాలయ ఐనాక్స్
వైజాగ్ : ముక్తాస్ ఎ2
గోపాలపట్నం : శంకర AC DTS
104ఏరియా : శ్రీలక్ష్మినరసింహ-2 AC DTS
గాజువాక : శ్రీకన్య-2 AC DTS
మింది (గాజువాక): గ్లోబెక్స్ -2 AC DTS
( మార్నింగ్‌షో & ఫస్ట్ షో )
షీలానగర్ : STBL2 AC DTS
( మార్నింగ్‌షో & ఫస్ట్ షో )
అచ్యుతాపురం: STBL2 AC DTS
( మార్నింగ్‌షో & ఫస్ట్ షో )
సబ్బవరం : STBL2 AC DTS
( మార్నింగ్‌షో & ఫస్ట్ షో )
మధురవాడ : STBL2 AC DTS
( మార్నింగ్‌షో & ఫస్ట్ షో )
విజయనగరం : NCS 4K DOLBY ATMOS
విజయనగరం : NCS ఐనాక్స్
విజయనగరం : SVC మల్టీప్లెక్స్
శ్రీకాకుళం : సరస్వతి AC DTS
అనకాపల్లి : పర్తిసాయి AC DTS
పార్వతీపురం : TBR-2 AC DTS
బొబ్బిలి : TBR-2 AC DTS
నర్సీపట్నం : బంగార్రాజు AC DTS
యలమంచిలి : తులసి చిత్రమందిర్ AC DTS
చీపురుపల్లి : విష్ణు AC DTS
పాలకొండ : సాయికళామందిర్ AC DTS
కొత్తవలస : జయా AC DTS
చోడవరం : సాయిసిరిమేక్స్ AC DTS
నరసన్నపేట : వెంకటేశ్వర-2 AC DTS
పలాస : భాస్కరరామ AC DTS
సాలూరు : లక్ష్మి AC DTS
పాయకరావుపేట : గౌతమ్ AC DTS
కొత్తూరు : గౌరీశంకర AC DTS
వేములపూడి : వెంకటవేమ AC DTS
రిలీజ్ : శ్రీ వెంకటేశ్వర ఫిలింస్,
ఫోన్: 0891-2515757
'DIL' RAJU PRESENTS
SRI VENKATESWARA CREATIONS
సూపర్ హిట్
7 వ రోజు


SHIRISH MICKEY J MEYER G R KRISHNA SAMEER REDDY
HARSHITH REDDY - BEKKEM VENUGOPAL (GOPI)
ABBURI RAVI TAMMI RAJU BANDI RATNA KUMAR RAMANA VANKA STUNT SIVA

# ఏదేమైనా సీఏఏను అమలు చేసి తీరుతాం: కిషన్ రెడ్డి



హైదరాబాద్ : ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసినా పౌరసత్వ సవరణ చట్టాన్ని(సీఏఏ) అమలు చేసి తీరుతామని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. సీఏఏ, ఎన్ఆర్‌సీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో సోమవారం బీజేపీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచందర్ రావు పాల్గొన్నారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక రంగంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని మోదీ క ృషి చేస్తున్నారని చెప్పారు. ఉమ్మడి పౌరసత్వ సవరణ చట్టం ఏ ఒక్క భారతీయుడికీ వ్యతిరేకం కాదని అన్నారు. రాహుల్ గాంధీ తీరు చదివిస్తే ఉన్న మతి పోయిందన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు సీఏఏపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. టీఆర్ఎస్, మజ్లిస్, కాంగ్రెస్ మూడు పార్టీలు ఒక్కటేనని.. టీఆర్ఎస్, కాంగ్రెస్‌లను నడిపించేది ఎంఐఎం పార్టీనేనని మండిపడ్డారు. హెూంశాఖ మంత్రిగా ఉన్న మహమూద్ అలీని కేసీఆర్, అసదుద్దీన్ ఇద్దరూ అవమానించారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం తగదని కిషన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్‌తో పాటు మరికొన్ని పార్టీలు కలిసి హింసకు పాల్పడుతున్నారని దుయ్య బట్టారు. బీహార్లో నిరసనల సందర్భంగా 280 మంది పోలీసులకు గాయాల య్యాయని. హింసలో పాల్గొన్న ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హింసాత్మక దాడిలో పాల్గొన్న వారి నుంచే నష్ట పరిహారం వసూలు చేస్తామని అన్నారు. ఏ ఒక? భారతీయుడికి ఈ చట్టం వ్యతిరేకం కాదని తెలిపారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజలను విభజించే ప్రయత్నం చేస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. స్వదేశీ శక్తులు, విదేశీ శక్తులు కలిసి మోదీ ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయని డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో కొంతమంది విధ్వంసకారులు పోలీసులపై దాడులకు పాల్పడిన విషయాన్ని గుర్తు చేస్తూ..పోలీసులకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల పట్టాలు

## జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్



విశాఖపట్నం: ప్రతిష్టాత్మకమైన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సన్నద్ధత తో ఉండాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను కోరారు. సోమవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన తహసీల్దార్లు, డిటిలు, ఇతర అధికారులతో ఆయన ఇళ్ల పట్టాల పంపిణీ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మార్చి 25న ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడానికి ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జనవరి ఒకటవ తేదీన విశాఖపట్నం రానున్నారని తెలిపారు. ఆరోజు ఆయన మండలాలలో పర్యటించి కార్యక్రమం ప్రగతిపై విస్త ృత స్థాయిలో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలోని లబ్ధిదారులకు ఆ గ్రామ పరిధిలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలిపారు. ప్రతి సచివాలయం లోనూ అర్హుల, అనర్హుల జాబితాలను, అర్హత ప్రమాణాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేని తరుణంలోనే, భూసేకరణ చేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో గుర్తించిన ప్రభుత్వ భూముల లో లేఅవుట్ వేసి, ప్లాట్లు సిద్ధం చేయాలని తెలిపారు. అలసత్వం లేకుండా పూర్తి శ్రద్ధతో పని చేయకపోతే, దాని వలన కలిగే పరిణామాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అర్బన్ ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ చేస్తున్నప్పుడు లబ్ధిదారుల గుర్తింపు లో అవకతవకలు, అక్రమాలు జరగకుండా పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ జి. స ృజన, జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల



విజయవాడ: ఏపీ వ ృత్తి విద్యా కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్షల (ఏపీ సెట్స్) షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సోమవారం తాడేపల్లిలో విడుదల చేశారు. ఏప్రిల్ 20 నుంచి 24 వరకు ఎంసెట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ప్రవేశపరీక్షలను నిర్వహించనున్నారు. ఐసెట్‌ను ఏప్రిల్ 27, ఈసెట్ ఏప్రిల్ 30న, పీజీ ఈసెట్ మే 2,3,4, తేదీల్లో నిర్వహిస్తారు. లాసెట్‌ను మే 8, ఎడ్‌సెట్ 9న నిర్వహించనున్నారు. ఏపీబీ ఆర్కిటెక్చర్ కోర్సుల కోసం నేరుగా అడ్మిషన్లు నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సురేష్ వెల్లడించారు.

# సీఎం జగన్ సభకు ఏర్పాట్ల పరిశీలన



చిత్తూరు : ముఖ్యమంత్రి హెూదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తొలిసారి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను అధికారులు పరిశీలి స్తున్నారు. వచ్చే నెల (జనవరి) 9న అమ్మ-ఒడి కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ చిత్తూరు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 47 లక్షల మంది లబ్ధి పొందనున్నారు. సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ భరత్ గుప్తా, ఎస్పీ సెంథిల్ కుమార్ దగ్గరుండి చూసుకుంటున్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న అమ్మ ఒడి కార్యక్రమానికి స్థల పరిశీలన చేస్తున్నామని కలెక్టర్ భరత్ గుప్తా పేర్కొన్నారు. సీఎం జగన్ మొదటి సారి జిల్లాకు రానున్న నేపథ్యంలో ప్రజలు భారీ ఎత్తున? తరలి వస్తారని, అందుకు తగిన భద్రతతోపాటు చర్యలు తీసకుంటామని ఎస్పీ సెంథిల్ కుమార్ స్పష్టం చేశారు. అమ్మ ఒడి కార్యక్రమాన్ని ద్విగిజయం చేసేందుకు అందరం కలిసి క ృషి చేస్తామని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.

# బాధితులకు న్యాయం జరగాలి

## జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్

విశాఖపట్నం: జిల్లాలో దళితులు, గిరిజనుల పై అట్రాసిటీ కేసులలో సత్వరమే దర్యాప్తు చేసి, బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ తెలిపారు. సోమవారం నాడు స్థానిక కలెక్టరేట్ లో జరిగిన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జిల్లా లో 2019 సంవత్సరంలో 165 మంది బాధితులైన దళిత, గిరిజన, పురుషులు, మహిళలకు రూ.1.87 కోట్ల ను పరిహారంగా చెల్లించినట్లు తెలిపారు. జనవరి నెల 7వ తేదీలోగా అన్ని మండలాలలో, సబ్ డివిజన్ స్థాయిలో కమిటీ సమావేశాలను ఏర్పాటు చేసి కేసులను సమీక్ష చేయాలని తెలిపారు. అనంతరం జనవరి రెండో వారంలో జిల్లాస్థాయిలో మరొకసారి విస్త ృత స్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ అధికారులు కేసుల దర్యాప్తు సకాలంలో పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయాలని తెలిపారు. బాధితులకు సత్వరమే ఉపశమనం కలిగించేలా పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దారు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ లు సంయుక్తంగా ప్రతి కేసును క్షుణ్ణంగా సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ప్రధానంగా రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి తహసీల్దార్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాలు అవసరమైన సందర్భంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, వారం రోజులలో వాటిని జారీ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శెట్టి ఫాల్గుణ, కరణం ధర్మశ్రీ, జీవీఎంసీ కమిషనర్ జి. స ృజన, రూరల్ ఎస్పి ఏ. బాబూజీ, జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డికె బాలాజీ, సబ్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎం. శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నగరంలో చలిపులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు



ఢిల్లీ: గత వందేళ్లలో ఎప్పుడూ లేనంతగా ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు భారత వాతావరణ కేంద్రం తెలిపింది. గత రెండు వారాల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతూ వస్తున్నాయని ప్రస్తుతం ఢిల్లీ షిమ్లాను తలపిస్తోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

ఇక సోమవారం రోజున గత వందేళ్లలో ఎప్పుడూ లేనంతగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. సోమవారం రోజున గరిష్ట ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌గా రికార్డు అయ్యిందని చెప్పారు. ఇక పగటి పూట వాతావరణం చాలా చల్లగా ఉంటుండగా రాత్రివేళల్లో ఎముకలు కొరికే చలి ఉంటోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇక డిసెంబర్ నెలకు గాను ఢిల్లీలో అత్యల్ప ఉష్ణోగ్రత సోమవారం రోజున నమోదైనట్లు చెప్పారు. 1901 నుంచి భారత వాతావరణ కేంద్రం ఉష్ణోగ్రతలను రికార్డు చేస్తోంది. అయానగర్ లో ఉన్న వాతావరణ కేంద్రం 7.8 డిగ్రీల సెల్సిషస్ టెంపరేచర్‌ను రికార్డు చేయగా రిడ్జ్‌లో 8.4 , పాలంలో 9, లోడిలో 9.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయని పేర్కొంది. గత 22 ఏళ్లలో ఎప్పుడూ లేనంతగా దేశ రాజధానిలో చలి వణికిస్తోందని అధికారులు చెప్పారు. ఇక కనీస ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు తెలుస్తోంది. డిసెంబర్ 14 నుంచి ఉష్ణోగ్రతలు ఇదే తరహాలో స్థిరంగా రికార్డు అవుతున్నట్లు వెదర్ డిపార్ట్‌మెంట్ చెబుతోంది. ఇదిలా ఉంటే సఫ్దార్‌జంగ్‌లోని అధికారిక వాతావరణ కేంద్రం ఇస్తున్న లెక్కల ప్రకారం శనివారం రోజున 2.4 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. సఫ్దార్‌జంగ్ వాతావరణశాఖ ఇచ్చే ఉష్ణోగ్రతలే అధికారికంగా తీసుకోవడం జరుగుతుంది.

ఇక సగటున 3.4 డిగ్రీల సెల్సియస్ నమోదు అవుతుందని అధికారులు తెలిపారు. సోమవారం రోజున ఢిల్లీ నగరాన్ని మంచు దుప్పటి కప్పేయడంతో చాలా విమానాలు ఆలస్యంగా నడిచాయి. కొన్ని విమానాలను దారి మళ్లించగా మరికొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇక ఢిల్లీలో పొగమంచు అలుముకోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. దారి కనిపించకపోవడంతో పలుచోట్ల వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొన్నాయి.

# లాభాల స్వీకరణ, మార్కెట్లు డీలా

ముంబై: దేశీయ స్టాక్‌మార్కెట్లు బలహీన పడ్డాయి. రికార్డుస్థాయిల వద్ద ట్రేడర్ల లాభాల స్వీకరణతో స్టాక్‌మార్కెట్లు ఇంట్రా డే నుంచి 250 పాయింట్లకు పైగా కుప్పకూలింది. ప్రస్తుతం కోలుకుంది. అమ్మ??కాలతో ఒడిదుడుకుల మధ్య కొనసాగుతున్న సెన్సెక్స్ 64 పాయింట్లు క్షీణించి 41511 వద్ద, నిఫ్టీ 14 పాయింట్ల నష్టంతో 12231 వద్ద కొనసాగుతోంది. దాదాపు అన్ని రంగాల్లోనూ అమ్మకాలు కనిపిస్తున్నాయి. ఎయిర్‌టెల్ మినిమం ప్రీపెయిడ్ చార్జింగ్ ప్లాన్ రేటును దాదాపు రెట్టింపు చేయడతో టెలికాం షేర్లు లాభపడుతున్నాయి. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకులు షేర్లు నష్టాలతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో రికార్డు స్థాయిని నమోదు చేసిన బ్యాంకునిఫ్టీ కూడా నీరసపడింది. టాటా మోటార్స్, సన్‌ఫార్మ, భారతి ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐషర్ మోటార్స్? లాభ పడుతుండగా, హిందాల్కో, యస్ బ్యాంకు, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ నష్టపోతున్నాయి.






# ప్రధాని నివాసంలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ అధికార నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీలోని 7 లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని నివాసంలో ఈ ప్రమాదం జరిగింది.

ఘటనా స్థలానికి తొమ్మిది అగ్నిమాపక యంత్రాలు చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఘటనా ప్రాంతానికి హుటాహుటిన అంబులెన్స్‌లు చేరుకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

కాగా, ప్రధాని అధికారిక నివాసంలో ఎలాంటి అగ్నిప్రమాదం జరగలేదని ప్రధాని కార్యాలయం ట్వీట్ చేసింది.

లోక్‌కళ్యాణ్ మార్గ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎల్‌కేఎం కాంప్లెక్స్‌లోని ఎస్‌పీజీ రిసెప్షన్ ప్రాంతంలో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుందని మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపింది.

# జగన్‌ను కలిసిన టిడిపి ఎమ్మెల్యే

అమరావతి: తన నియోజకవర్గ సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసినట్టు గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌రావు తెలిపారు. గుంటూరు పట్టణంలో వివిధ అభివ ృద్ధి పనుల గురించి అడగ్గా సీఎం జగన్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. తన నియోజకవర్గ పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించగా, రూ. 25 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించినట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం అమలుపై చంద్రబాబు నాయుడు ద్వంద్వ వైఖరితో ఉన్నారని అన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com